జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :249 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే శక్తివారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967



## యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

2

## రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

2



## పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్–కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం

2





## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు

- టీచర్లపై రాళ్లు, కర్రలతో దాడి చేసినవారిపై కఠిన చర్యలు
- టీచర్లపై రౌడీషీటర్లు, గంజాయి బ్యాచులను ఉసిగొల్పడం దారుణం
- స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైఎస్సార్సీపీ నేతల దాడిని ఖండించిన మంత్రి లోకేశ్
- శాప్ కార్యాలయం వద్ద రాళ్లు, కోడిగుడ్లతో అల్లర్లు

అమరావతి

ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ శ్రేణులు దాడికి దిగడం దారుణమని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. క్రీడలతో దేశ పతాకాన్ని రెపరెపలాడించి, ప్రతిభతో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన టీచర్లపై రాళ్లు, కర్రలతో దాడి చేయడ అనాగరికమని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులపై దాడికి - మిగతా3లో




## సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

2

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

- కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యం
- నారావారిపల్లె జన్మను ఇస్తే.. కుప్పంరాజకీయ జీవితాన్ని ఇచ్చింది
- గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం
- కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ చేస్తున్నాం



చిత్తూర్

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని నిరంతరం పనిచేస్తున్నామని ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమని అందుకోసం పనిచేస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు కుప్పంలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కుప్పంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్టీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి. రూ. 3.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ - మిగతా3లో




## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం

2

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- ప్రస్తుతం విశాఖకు 470 కి.మీ. దూరంలో కేంద్రీకృతం
- రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే సూచన
- సెప్టెంబర్ 23న రాత్రి ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరం దాటే అవకాశం



అమరావతి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరం వైపు దూసుకొస్తోంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సోమవారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం ఈ వాయుగుండం ఒడిశాలోని పూరీకి ఆగ్నేయంగా 310 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు తూర్పు ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల - మిగతా3లో

# రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ



- మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్
- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక

అమరావతి

ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్ధీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో



## మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

- టారిఫ్‌లకు అసలు కారణం ఇదేనా?
- 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు
- 2001 సెప్టెంబర్‌లో ఎత్తివేసిన నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం

2



## లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే వైసీపీ కుట్ర

- శాప్ వద్ద రాద్ధాంతం చేసింది రౌడీషీటర్లు, వివిధ కేసుల్లో నిందితులే
- డీఎస్సీపై ఆందోళన చేసింది అభ్యర్థులు కాదు, రౌడీషీటర్లని హోంమంత్రి అనిత ఆరోపణ
- శాప్ కార్యాలయం వద్ద అల్లర్లకు పాల్పడ్డారని అనిత ఆగ్రహం
- నిరసనకారుల్లో చాలామందిపై కేసులు ఉన్నాయి
- అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

3లో

# భక్తిభావంతో కుంకుమ పూజ..గన్నవరంలో ఆధ్యాత్మిక శోభ





**శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు**

**ఎటపాక, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం ప్రధాన కూడలి ధర్మయ్య సెంటర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలో సోమవారం కుంకుమ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక మండపంలో నిర్వహించిన ఈ పూజలో స్థానిక మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ వినాయక స్వామికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక కుంకుమ పూజలో మహిళలు పాల్గొని తమ కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గణనాథుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడగా, భక్తుల జయజయధ్వానాలు, నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సమన్వయంతో సేవలందించారు.

## నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



**నంద్యాల:సెప్టెంబర్=21ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టర్ ఆఫీస్ ముందు భారీగా ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల నుండి సిపిఎం జిల్లా నాయకులు ఏం సుధాకర్, కౌలు రైతు సంఘం నాయకులు దండు రామసుబ్బయ్య మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రుద్రమకోట ప్రజలకు ఇళ్ళ పట్టాల పంపిణి

**వేలేరుపాడు : 21 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** సోమవారం నాడు వేలేరుపాడు మండలం రుద్రమకోట గ్రామ ప్రజలకు జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం లో ఆర్ అండ్ ఆర్ కాలనీ లకు సంబంధించిన ఇళ్ళ పట్టాలను కూటమి ప్రభుత్వ నాయకులు రుద్రమకోట సచివాలయంలో సుమారు 400కు పైగా ఉన్న పట్టాలను పంపిణి చేశారు,టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సారె బాబ్జి ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అశోక్, సంజయ్, బాబ్జి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు గృహాలు నిర్మించక పోగా పరిహారాన్ని దూరం చేశారని పోలవరం ప్రాజెక్ట్ ని ఒక్క ఇటుక కూడా పెట్టకుండా నిర్లక్ష్యం చేశారని, అలాగే నిర్వాసితులకు కట్టాల్సిన ఇళ్లను కూడా నిర్మించకుండా నాశనం చేశారని ఎద్దేవా చేశారు, వైఎస్ ఆర్ హయాంలో 115000/- తీసుకున్న రైతులకు జగన్ అధికారం లోకి వస్తే ఐదు లక్షలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక నిర్వాసిత రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలే లేవన్నారు, 2017 వ సంవత్సరంలో చంద్రబాబు ఎకరాకు పది లక్షల పరిహారం ఇచ్చిన దేవుడు అన్నారు, మళ్ళా 2024 వ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నిర్వాసితులందరికి పరిహారం ఇచ్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, పట్టాలు అందుకున్న నిర్వాసితులు కూటమి ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు కీ, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ కీ, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి, ఎంపీ పుట్టామహేష్ కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, పట్టాలు ఎప్పుడు ఇస్తారో, పరిహారాన్ని చూస్తామో లేదో అనే అనుమానం మాకు 2019 నుండి 2024 వరకు అనుకున్నాం అని,2024 లో కూటమి ప్రభుత్వం వచ్చాక మా రుద్రమకోట ప్రజల ఆకాంక్ష నెరవేరిందని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు, ఇది మంచి ప్రభుత్వం అని, ఇలాగే కొనసాగుతూ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనీ కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబ్జి, ఉపాధ్యక్షులు కురిమెళ్ల కృష్ణ,అమరవరపు వెంకన్న, ఐటీడీపి ఏలూరు జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, క్లసర్ ఇంచార్జ్ కోటిపల్లి ముత్యాలరావు, యూత్ ప్రెసిడెంట్ చిట్టిపోతుల పోషిబాబు, సంతోష్,క్లస్టర్ ఇంచార్జ్ సలీమ్, జనసేన పార్టీ కార్యదర్శులు బద్దుల శివరామ్ ప్రసాద్ , కొనపాకల సాయి, సవలం వంశీ, గడిదేశీ చంటి, రుద్రమకోట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల తాగునీటి సమస్యపై డీవైఎఫ్ఐ నిరసన



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా గోపవరం మండలం చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చెడిపోయిన బోరును వెంటనే మరమ్మతు చేసి విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించాలని డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, ఎస్.కె. ఆదిల్ డిమాండ్ చేశారు. సోమవారం బద్వేల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న గోపవరం పాఠశాలలో బోరు 20 రోజులుగా పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధికారులకు రాతపూర్వకంగా తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అలాగే పి.పి.కుంటలోని పాఠశాలలోనూ తాగునీటి సమస్య ఉందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రెండు పాఠశాలల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మహిళా కన్వీనర్ ఎస్.కె. ఫాతిమా, పట్టణ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శి సుధాకర్, నాయకులు విజయ్, నిహార్, హర్షిత్, సన్నీ, యూనస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల కొత్త వీధిలో ఘనంగా జరిగిన సరస్వతి పూజ





**ఆలమూరు సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని కొత్త వీధిలో శ్రీ లక్ష్మి గణపతి సాయిరామ్ ఆలయం వద్ద జరుగుతున్న వినాయక చవితి నవరాత్రులు వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి అత్యంత ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు.ఆలయ ప్రధాన పూజారి ముసునూరి వెంకన్న బాబు అల్లుడు బులుసు రవి శాస్త్రి వేద మంత్రోచ్చారణలతో గణనాధుడికి విశేష పూజలు, సరస్వతి పూజ జరిపించారు.ఇక్కడ జరిగిన సరస్వతి పూజలో సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పురోహితులు చెప్పినట్లు అత్యంత భక్తి శ్రద్ధలతో సరస్వతి పూజ చేసినారు. సరస్వతి పూజ చేయించుకున్న విద్యార్థిని విద్యార్థులందరికి మురకొండ సూరిబాబు కనకమహాలక్ష్మి దంపతులు సరస్వతి దేవి ఫొటో,బుక్స్, పెన్స్,పెన్సిల్స్,పలకలు, బలపముల బాక్స్‌లు ఇచ్చినారు.సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికి, వచ్చిన భక్తులకు మురకొండ సూరిబాబు కనకమహాలక్ష్మి దంపతులు పులిహోర ప్రసాదం పెట్టినారు.శ్రీ లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులందరి కృషితో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఫొటో అండ్ వీడియో షూటింగ్ తీసి మంచి అత్యాధునికంగా ఎడిటింగ్ చేసిన కాళీ ఎడిట్స్ అండ్ విఎఫ్ఎక్స్ సుంకర కాళీ, లక్కీ క్లిక్స్ మెర్ల వెంకట్ కి శ్రీ లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసారు.

# ఆలమూరులో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



**ఆలమూరు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**తెలుగు సాహిత్యానికి ఆధునిక దిశను చూపిన మహాకవి, రచయిత, నాటకకర్త, సంఘ సంస్కర్త గురజాడ వెంకట అప్పారావు 1862 సెప్టెంబర్ 21న జన్మించారు.ఆయన రచించిన 'కన్యాశుల్కం' తెలుగు నాటక సాహిత్యంలో విశిష్టమైన స్థానం పొందింది. ఈ నాటకం ద్వారా అప్పటి సమాజంలోని బాల్యవివాహం, కన్యాశుల్కం వంటి సామాజిక సమస్యలను ప్రశ్నించారు.ఆయన ప్రసిద్ధ దేశభక్తి గీతం 'దేశమును ప్రేమించుమన్నా' తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచింది. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అనే భావన ద్వారా దేశం అంటే కేవలం భూభాగం కాదు, ప్రజలే దేశానికి ప్రాణం అనే మానవతా దృక్పథాన్ని చాటారు.ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీఓ ఏ. రాజు,ఎంఆర్వో కె. కుశరాజు,ఎంఈఓ బి.అప్పాజీ గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.స్త్రీ విద్య, సమాజ శ్రేయస్సు, మానవతా విలువల కోసం గురజాడ చేసిన విశేష కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం శివాలయంలో అన్నదాన సేవ

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**ఎటపాక, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**పవిత్ర సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శివాలయంలో సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరమేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గొట్టుపూల్ల కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన తోటకూరి వెంకటేశ్వరరావు, సత్యవేణి దంపతులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. దీంతో ఆలయానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సోమవారం నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అన్నదానం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. పవిత్ర సోమవారం సందర్భంగా శివాలయంలో భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.


## వర్షాలతో రైతుల్లో ఉపశమనం

**రిజర్వాయర్లు, చెరువులకు చేరుతున్న నీరు -- రైతుల్లో హర్షం**




**బనగానపల్లె :సెప్టెంబర్=21 ప్రజాజ్యోతి** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలు నెలలుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు కొంత ఉపశమనం కలిగించాయని సీపీఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య అన్నారు.అవుకు మండలంలోని రిజర్వాయర్ ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వాగులు, వంకల ద్వారా ఎత్తిపోతల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతున్నదని తెలిపారు. గొల్లలేరు పారడంతో పరిసర ప్రాంతాల్లోని రైతుల్లో ఆశలు చిగురించాయని అన్నారు.అలాగే యాగంటి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాతపాడు చెరువుకు నీరు చేరడం సంతోషకరమైన విషయమని శివయ్య పేర్కొన్నారు. పసుపల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు గుండుమల్లప్ప స్వామి ఎత్తిపోతల నీరు పొంగిపొర్లడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వర్షాలు మరింతగా కురిసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిండాలని, భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం కూడా వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని రబీ సీజన్ లో వేసే పంటలకు విత్తనాలు భూమి మందులు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ఇది వరకు నష్టపోయిన రైతులకు సహాయం అందించాలని సీపీఐ తరపున శివయ్య కోరారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కొత్తూరు సుబ్బయ్య పాల్గొన్నారు

## పోలీసు వ్యవస్థలో ఖాళీగా ఉన్న 11వేల ఎస్సై కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాల ఎఐవై ఎఫ్




**నంద్యాల:సెప్టెంబర్=21ప్రజాజ్యోతి** ఎఐవై ఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా నంద్యాలలో నీ పద్మావతి నగర్ సర్కిల్‌ఆందోళన నిర్వహించి తదుపరి పి జి ఆర్ ఎస్ లో డిఆర్ఓ రామ్ నాయక్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

**ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు మాట్లాడుతూ**

పోలీస్ శాఖలో 11 వేల పోస్టులు ఖాళీగా ఉంటే 2050 పోస్టు విడుదల చేయడం ప్రభుత్వం కరెక్టు కాదని కావున తక్షణమే రీ నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు కల్పించడానికి తక్షణమే ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని వారు కోరారుఅదేవిధంగా అర్హులైన పోలీస్ శాఖలో అభ్యర్థుల వయో పరిమితిని 5 ఏళ్లకు పెంచాలి పోలీసులకు పని భారం తగ్గించాలని వాటికి ప్రభుత్వం కృషి చేయాలని వారు తెలిపారు అయితే సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లో ఫీజులు ఖర్చు ఉద్యోగం తమ జీవితం లక్ష్యంగా భావించి యువత నోటిఫికేషన్ ఎదురుచూస్తున్న తరుణంలో వారి ఆశలను నిరుస్తాహపరుస్తూ 2050 పోస్టులు వదలడం సమంజసంగా లేదని కావున నిరుద్యోగ యువత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి కలలు కన్నా నిరుద్యోగ యువతకు ఆదర్శంగా ఈ ప్రభుత్వం నిలవాలని పోలీసు వ్యవస్థ అనేది ప్రభుత్వ నడిపే దానికి బలమైన సమస్త కనుక లా అండ్ వ్యవస్థ బాగుండాలంటే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదన్న పోలీస్ వ్యవస్థ ముఖ్యంకానుక తక్షణమే ఈ నోటిఫికేషన్ విడుదల చేసి వాటితో పాటుగా ఈ పోస్టులకుఅర్హులైన నిరుద్యోగులకు వయోపరిమితిని ఐదు సంవత్సరాలు పెంచాలని నిరుద్యోగ వ్యవస్థకు ఈ ప్రభుత్వం అండగా ఉండాలని లేని పక్షాన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలిసొచ్చి నిరుద్యోగులు అందర్నీ కలుపుకొనీ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అదేవిధంగా ఎలక్షన్ నోటిఫికేషన్ కంటే ముందుగానే పెండింగ్లో ఉన్న పోలీసు నోటిఫికేషన్లను విడుదల చేయాలని లేని పక్షంలో కలిసిచ్చే నిరుద్యోగుల కలుపుకొని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలను కూడా చేపడతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్ ,శ్రీకాంత్ ,బన్నీ, చరణ్ రాజేష్ మధు తదితరులు పాల్గొనడం జరిగింది

# జల్లిపల్లి--పీఏబీఆర్ డ్యామ్ రహదారికి మరమ్మతులు సేయాలని కలెక్టర్ కీ వినతి పత్రము

**సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** విశాలాంధ్ర కూడేరు.జల్లిపల్లి నుంచి పీఏబీఆర్ డ్యామ్ వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారిని తక్షణమే మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలని సోమవారం బిజెపి మండలఅధ్యక్షులు బి గోపాల్ బిజెపి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి కోయిల రామాంజనేయులు తదితరులు వినతి పత్రం అందసేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం, కూడేరు మండలం, జల్లిపల్లి గ్రామం మరియు పరిసర గ్రామాల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జల్లిపల్లి నుంచి పీఏబీఆర్ డ్యామ్ వరకు ఉన్న ప్రధాన రహదారిని పూర్తిగా అభివృద్ధి చేసి, ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.ఈ రహదారి చాలా కాలంగా అధ్వానంగా ఉంది. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా జల్లిపల్లి గ్రామ ప్రవేశం వద్ద నుంచి పీఏబీఆర్ డ్యామ్ వైపు వెళ్లే రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారి కేవలం జల్లిపల్లి గ్రామ ప్రజలకే కాకుండా వందలాది గ్రామాల ప్రజలకు కీలకమైన అనుసంధాన రహదారిగా ఉంది. రాయదుర్గం, కనేకల్లు, బెలుగుప్ప, ఉరవకొండ, కూడేరు



మండలాల పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు.రహదారిపై ప్రతిరోజూ విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు, రోగులు, మహిళలు, ఇతర ప్రజలు ప్రయాణిస్తున్నారు. రహదారి దెబ్బతిన్న కారణంగా వారి రోజువారీ ప్రయాణం చాలా కష్టంగా మారింది.ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారి ఎక్కడ ఎంత లోతుగా ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే



ప్రజలకు ఈ రహదారి చాలా ముఖ్యమైనదిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె రామాంజనేయులు మనోళ్ల పాల్గొన్నారు.

# మైనార్టీల ఆస్తులు కబ్జా చేస్తారా? కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్ర ధ్వజం

**నంద్యాల:సెప్టెంబర్=21ప్రజాజ్యోతి** అధికారంలోకి వస్తే వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామని మాయమాటలు చెప్పిన కూటమి నేతలు, నేడు మైనార్టీల స్థలాలను ప్రభుత్వానికి ధారాదత్తం చేయడం ఘోరాతిఘోరం. స్వయంగా ప్రభుత్వమే మైనార్టీల హక్కులు, స్థలాలను కబ్జా చేసే దుస్థితికి దిగజారింది" అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలో కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఎస్డీపీఐ (ఎస్ డి పి ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి శిల్పా రవిరెడ్డి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషాతో



కలిసి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్సార్సీపీ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమం, విద్య కోసం ఎంతో కృషి చేశారు. అందులో భాగంగానే నంద్యాలలో ఉర్దూ కళాశాల వసతిగృహం భవనాలను నిర్మిస్తే, ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించు కోవాలని చూడటం దారుణం అన్నారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీల స్థలాలను కేవలం వారి అభ్యున్నతికే ఉపయోగించాలి తప్ప ప్రభుత్వ అవసరాలకు వాడరాదన్నారు. అధికారం చేపట్టి రెండున్నరేళ్లు కాస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, కొత్త పెన్షన్ల ఊసే లేదు. రైతులకు 'రైతు భరోసా' ఎగ్గొట్టి వారిని రోడ్డున పడేసిన దౌర్భాగ్య ప్రభుత్వం అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల హక్కులను కాలరాస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. బాధితులు, ప్రజాసంఘాలు చేసే ప్రతీ పోరాటానికి వైఎస్సార్సీపీ వెన్నుముకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, రాష్ట్రఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ తమిమ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, గన్ని కరీం, జలీల్, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా సమస్యపై వెంటనే స్పందించిన టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి



**ఆలూరు, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి చొరవతో మఠ్రి స్వామి మఠం కాలనీ ప్రజల విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం లభించింది. ఆలూరులోని మఠ్రి స్వామి మఠం కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న వైకుంఠం జ్యోతి వెంటనే స్పందించి, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆమె చొరవతో విద్యుత్ శాఖ అధికారులు



స్పందించి, కేవలం గంట వ్యవధిలోనే విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం చూపించారు. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వెంటనే పరిష్కరించేందుకు కృషి చేసిన టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతికి మఠ్రి స్వామి మఠం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఆమె చొరవపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా కామని వేణుగోపాల్ రెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు

**కోవెలకుంట్ల:సెప్టెంబర్ = 20 ప్రజాజ్యోతి** కుందూ కామని వేణుగోపాల్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా మిత్రులు, కుటుంబ సభ్యులు కోవెలకుంట్ల పట్టణంలోని వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ కుందూ నదీ పరివాహక ప్రాంతాన్ని త్రాగునీరు, సాగునీరుతో సస్యశ్యామలం చేయాలని అహర్నిశలు పోరాడి, జోలద రాశి రిజర్వాయరు అనుమతులు సాధించి, నిర్మాణం కోసం పరితపించిన కుందూ భగీరథులు అనే కొనియాడారు, అలానే కుటుంబ







సభ్యులు కుటుంబాని కన్నా కుందూ నదినే ఎక్కువగా ప్రేమించారని వారిని గురించి చెబుతూ "కీశే "కామని వేణుగోపాల్ రెడ్డి సాగునీటి కోసం మీరు చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది. మీ సేవలు, మీ త్యాగం,మీ ఆశయం మా హృదయాల ఎల్లవేళలా నిలిచి ఉంటాయని చెప్పు కొచ్చారు, ఈ సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలోని ప్రజాసంఘాలు కుల సంఘాలు వారు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా మొదటగా కుందూ నదిపై అనుమతులను పొంది నిలిచిపోయినటువంటి రిజర్వాయర్ ను నిర్మించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, కోవెలకుంట్ల నియోజకవర్గాన్ని పునఃసాదించేలా ప్రజా ఉద్యమంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని,అలానే ప్రస్తుత నియోజకవర్గంలో ఉన్నటువంటి మంచినీటి మరియు సాగునీటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని వీటితో పాటుగా రాయలసీమకు జీవనాడి అయినటువంటి కృష్ణా నదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ లేదా సిద్దేశ్వరం వద్ద అలుగున నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వాలను ఒప్పించేలా చర్యలు చేపట్టాలనే ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించి సమీప భవిష్యత్తులో వీటిపై పోరాటం చేస్తామని నిర్ణయించారు, ఈ కార్యక్రమం నందు కుందు పోరాట సమితి,కుందువు పరిరక్షణ సమితి కోవెలకుంట్ల ప్రజాసంఘాల వారు కుల సంఘాల వారు మరియు గడ్డం రామకృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ నియామకాల అవకతవకలపై గళమెత్తిన వైఎస్సార్‌సీపీ దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి దండు బాబు




**బనగానపల్లె :సెప్టెంబర్=21ప్రజాజ్యోతి** వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని. రామిరెడ్డి అన్న గారి నాయకత్వంలో యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి అన్న గారి సూచనల మేరకు ఈరోజు విజయవాడలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల అవకతవకలకు వ్యతిరేక నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరగాలని, నియామక ప్రక్రియలో పారదర్శకత, న్యాయం పాటించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.నిరుద్యోగుల హక్కుల కోసం... సామాజిక న్యాయం కోసం... ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది. దండు మధుబాబు వైఎస్సార్‌సీపీ దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి బనగానపల్లె నియోజకవర్గం

# ఏపీలో మద్యం దుకాణాల రెన్యువల్ 21 కి లాస్ట్



**నంద్యాల:సెప్టెంబర్=21ప్రజాజ్యోతి** ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల రెన్యువలు గడువు సోమవారంతో ముగియనుంది. రాష్ట్రంలో 3,650 షాపుల లైసెన్సుల రెన్యువల్ లు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నిన్న (ఆదివారం) సాయంత్రం 6 గంటల వరకు 2,993 మంది (82%) దరఖాస్తు చేసుకున్నారు. కొందరు పూర్తి, మరికొందరు పాక్షికంగా రుసుము చెల్లించగా.. ప్రభుత్వానికి రూ.770.3 కోట్ల ఆదాయం సమకూరింది. ఇంకా 657 షాపులకు దరఖాస్తులు రావాల్సి ఉంది. నిన్నా సాయంత్రం వరకు టైమ్ ఉంది కాబట్టి ఇంకా ఎన్ని షాపులు రెన్యూవల్ చేసుకుంటాయో తెలియాల్సిఉంది. అలాగే ప్రభుత్వం కూడా మరికొంత సమయం ఇస్తుందో.. లేదో చూడాలి..

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 105 ఫిర్యాదులు

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి**

**చట్ట పరిధిలో సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**



**నంద్యాల:సెప్టెంబర్=21దప్రజాజ్యోతి** జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపి ఎస్ నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 21-09-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

# తిరుపతి లో రక్తం ఇప్పిచ్చిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్

**రక్తదానం చేయండి నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడుదాం**




**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** సోమవారం తిరుపతి లో బర్డ్ స్ హాస్పిటల్ నందు లక్ష్మీదేవి అనే పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అవసరశీ కాగా గుంతకల్లు లైవ్ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా తిరుపతి లో బేల్దారు పని చేస్తున్న కర్నూలు జిల్లా వలగుంద మండలం గజ్జెల్లి గ్రామానికి చెందిన ఓ పాజిటివ్ రక్తదాత బాషా కి సమాచారం ఇవ్వగా అతను వెంటనే స్పందించి నాది కూడా ఓ పాజిటివ్ అని తెలిపి బర్డ్ స్ హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేశాడు. ఓ పాజిటివ్ రక్తదానం చేసిన భాషా కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండా నూరేళ్లు ఆయుషు ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇంటింటికి ఒక రక్తదాత కావాలి తయారు కావాలని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్ పిలుపునిచ్చారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు.కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, స్థల వివాదాలు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు ఎస్పీ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల విషయంలో అవసరమైన చోట ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఇందుకోసం సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీపై తీసుకున్న చర్యల వివరాలను కార్యాలయానికి నివేదించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

**గురజాడ అప్పారావు అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ కు సన్మానం**



**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** సోమవారం వజ్రకరూర్ మండలం గంజికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రముఖ సాహితీవేత్త, సామాజిక సంస్కర్త, ప్రజా చైతన్యవాది గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగనివాళుల ర్పించారు. కార్యక్రమంలో వక్తలు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వి గంగరాజు కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ "దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్" అంటూ ప్రజల్లో దేశభక్తి, మానవతా విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించిన మహోన్నత వ్యక్తి గురజాడ అప్పారావు అని కొనియాడారు. ఆయన రచనలు సమాజంలోని మూఢనమ్మకాలు,అసమానతలు, సామాజిక దురాచారాలను ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాయని తెలిపారు. గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం తెలుగు సాహిత్యం లో ఒక గొప్ప సామాజిక మార్పుకు నాంది పలికింద ని, స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలు, బాల్యవివా హాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలను ఆయన తన రచనల ద్వారా తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో కూడా గురజాడ ఆలోచనలు ఎంతో ప్రాసంగికమని, యువత ఆయన సాహిత్యా న్ని అధ్యయనం చేసి శాస్త్రీయ దృక్పథం, మానవతా విలువలు, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కవిగా రచయితగా ఈ స్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న అబ్దుల్ ఖాదర్‌కు గురజాడ అప్పారావు అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయు లు నాగరత్న ఉపాధ్యాయు నిలు శకుంతల, ఎస్తేర్ అలాగే ఆర్డిటి ఉపాధ్యాయులు కావలి మల్లికార్జున, సోషల్ వర్కర్ భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫక్రుద్దీన్ పాలెంలో మైసమ్మ చెరువును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**73 లక్షలతో సుందరీకరణ.. పాల్గొన్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిరప్రసాద్**



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పిఠాపురం రూరల్ మండలం, ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పథకం కింద రూ.73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ఆయన సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. చెరువు సుందరీకరణలో భాగంగా ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ తదితర వసతులను ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం, వినోదానికి అనువైన వాతావరణాన్ని కల్పించేలా చెరువులను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక చొరవ చూపుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజాపయోగ కార్యక్రమాలు మరిన్ని కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, బత్తుల బలరామకృష్ణ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డిని సన్మానించిన మండల టీడీపీ నాయకులు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్,సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం,సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో తాసిల్దార్‌గా పనిచేస్తున్న రజినీకాంత్ రెడ్డికి ఏపీఆర్ఎస్ఏ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కౌతాళం మండలం తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డిని శాలువా మరియు పూలమాలతో సన్మానించిన మండల తెలుగుదేశం నాయకులు,ఇలాంటి పదవులు మరెన్నో లభించాలని మరియు ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం రజనీకాంత్ రెడ్డికి కలగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డికి స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో రి సర్వే సమస్యలకు పరిష్కార దిశగా పరిష్కరిస్తున్నారు, తాసిల్దార్ రజినీకాంత్ రెడ్డి మరెన్నో సేవలో ప్రజలకు ఉపయోగపడేలా పనిచేయాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు అన్నారు,ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్, వల్లూరు బసన్న గౌడ్, వడ్డే చిన్న సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళ శ్రీనివాస్ కు టీడీపీ కాకినాడ రూరల్ మండల అధ్యక్ష బాధ్యతలు

**టీడీపీ మండల అధ్యక్షులు గా కాళ్ళ శ్రీనివాస్**



**కాకినాడ రూరల్ : (ప్రజా జ్యోతి) కాకినాడ:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సూచనలు, ఆశయాలకు అనుగుణంగా కాకినాడ రూరల్ మండల నూతన కమిటీని ప్రకటించారు . దీనిలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ పిల్లి అనంతలక్ష్మిసత్తిబాబు అడుగుజాడల్లో పార్టీకి నిరంతరం విధేయత కలిగి ఉన్నటు వంటి రమణయ్యపేట పంచాయితీ రాయుడు పాలెం కు చెందిన కాళ్ళ శ్రీనివాస్ ను తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ మండల అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆయనను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.పార్టీపై నిబద్ధతతో పనిచేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాళ్ళ శ్రీనివాస్ కీలకంగా వ్యవహరించారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆయనకు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా కాళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాళ్ళ శ్రీనివాస్ ఎంపికపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు...

## పెండింగ్ అర్జీలపై అధికారులను నిలదీసిన కలెక్టర్



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నమోదయ్యే ప్రతి అర్జీపై అధికారులు తక్షణమే స్పందించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన 194 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.తన పరిధిలోని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపిన కలెక్టర్, మిగిలిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులతో విచారణ, పరిశీలనకు ఆదేశించారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా ప్రక్రియకు సంబంధించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పరిష్కరించాలని సూచించారు.వివిధ శాఖల్లో భారీగా పెండింగ్‌లో ఉన్న అర్జీలపై కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఫోటో అప్‌లోడ్, భూముల సర్వే, పింఛన్ల అనుమతులు తదితర అంశాల్లో గడువు దాటుతున్న అర్జీలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టం చేశారు. నిజాంపట్నం మండలంలో భూముల సర్వేకు సంబంధించిన అర్జీలు పరిష్కారం కాకపోవడంపై సంబంధిత సర్వేయర్‌కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు.పీజీఆర్ఎస్‌కు గైర్హాజరైన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిపై కూడా షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఆర్వోను ఆదేశించారు. పింఛన్లకు సంబంధించిన అర్జీలను త్వరితగతిన పరిశీలించి అధికారిక అనుమతులు ఇవ్వాలని, పెండింగ్ పేరుతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు.అర్జీల పరిష్కారంలో ముందస్తు ఆడిట్ నిర్వహిస్తున్న మెప్మా పీడీ ఆనంద సత్యపాల్‌ను, సమస్యలపై వేగంగా స్పందిస్తున్న ఎన్టీఆర్ భరోసా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ, ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శంఖవరంలో డ్రైనేజీ దుస్థితి.మురుగునీటిలోనే ప్రజల రాకపోకలు

కొద్దిపాటి వర్షానికే రోడ్లపై మురుగునీరు.. పట్టించుకోని అధికారులు..
తీవ్ర ఇబ్బందుల్లో స్థానికులు



**శంఖవరం: సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం ప్రధాన రహదారిపై మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, మురుగు కాలువలు పూడికతో నిండిపోవడంతో మురుగునీరు రహదారిపైకి వచ్చి నిలిచిపోతోంది. దీంతో వాహనదారులు బురదనీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. రహదారిపై గుంతల్లో నీరు నిలిచి పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆలయాలకు వెళ్లే భక్తులు మురుగునీటిలోనే నడవాల్సి వస్తోందని వాపోతున్నారు. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్యపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువల్లో పూడికను తొలగించి, రహదారిపై నిలిచిన మురుగునీటిని తొలగించడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని శంఖవరం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు గ్రహీత యామిని దేవిశ్రీ కి సత్కారం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21.**బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు పొందిన పాలకొల్లు ప్రభుత్వ కళాశాల స్టూడెంట్ కె యామిని శ్రీదేవిని సోమవారం స్థానిక రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్న మాణిక్యాలరావు చేతుల మీదుగా సత్కరించారు. విద్యార్థుల సమస్యలపై స్పందించడం, యువతలో చైతన్యం కల్పించడం మానవతా విలువలను ప్రోత్స హించిడం వంటి సేవలకు గుర్తింపు గా యామిని దేవిశ్రీ అవార్డు పొందటం అభినందనీయ మని జోగాడ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ ఫైనల్ పొలిటికల్ సైన్స్ చదువుతున్న కె. యామిని దేవిశ్రీ చిన్న వయస్సు నుండే సమాజసేవలో పాల్గొనటంతో సమాజంలో గుర్తింపు గౌరవం పొందుతుందని రాహుల్ సామాజిక సేవా సంస్థ సభ్యులు గంగిరెడ్ల ప్రసాద్, వీరా మల్లికార్జునుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి. కృష్ణ కళాశాల విద్యార్థులు స్టూడెంట్స్ పాల్గోని యామిని దేవిశ్రీని అబినందించారు.

## తహసిల్దార్ బాలకిషన్ కు వినతి పత్రం సమర్పించిన మండల వైసీపీ నాయకులు




**కంబదూరు సెప్టెంబర్:21 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** మండల వ్యాప్తంగా చేపడుతున్న గాలి మరల ఏర్పాటు ప్రక్రియలు పారదర్శకత లోపించడం భూసేకరణలో అక్రమాలు, ఆలయ మాన్యం భూముల ఆక్రమణ, రైతులకు చెందిన భూములకు ఇస్తున్న పరిహారంలో హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయని, రాళ్ల అనంతపురం వద్ద పెన్నా నది పరివాహక ప్రాంతాల నుండి చెన్నంపల్లి నూతిమడుగు వరకు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తూన్నారన్నారు. అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట చేయాలని, ఇష్టారాజ్యంగా పనులు చేస్తుండటం తో గ్రామాల్లో ఉన్న కల్వర్టులు,పైపు లైన్ పగిలి తాగు నీటి సమస్య ఏర్పడిన కారణంగా మండల కేంద్రం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టడానికి అనుమతి ఇవ్వాలని సోమవారం ఆ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ బాలకిషన్ కు మెమొరాండం సమర్పించారు.

## వీఆర్ఏల నిరసన కు మండల వైఎస్ఆర్సిపి నాయకులు సంఘీభావం



**కంబదూరు సెప్టెంబర్ 21 : (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కంబదూరు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ ఏలు సోమవారం కార్యాలయం ఆవరణంలో 6వ రో జు నిరసన దీక్ష చేపట్టారు. ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు డిమాండ్లతో కూడి న ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తమకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నామినీలను వీఆర్ఏలుగా నియమించడంతో పాటు, కారుణ్య నియామకాలుచేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 6వ రోజుకొనసాగుతున్న వీఆర్ఏల నిరసన దీక్ష కు మద్దతుగా కంబదూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీలో 20,846 మంది ఓటర్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితా ఫారం--6లో ప్రచురణ



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు పురపాలక సంఘ పరిధిలోని 23 వార్డులకు సంబంధించిన వార్డు వారీ ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెప్టెంబర్ 7, 2026న జారీ చేసిన ఆదేశాల మేరకు 01.01.2026ను అర్హత తేదీగా పరిగణిస్తూ ఎస్టీ, ఎస్సీ, మహిళలు, బీసీ తదితర ఓటర్ల వివరాలను సిద్ధం చేశారు.గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులకు వార్డు వారీగా ఓటర్ రిజిస్టర్లను రూపొందించి, సెప్టెంబర్ 21, 2026న నిర్దేశించిన ఫారం--6లో ప్రచురించారు.ఓటర్ల వివరాలు లోకి వెళితే ఎస్టీ: 46 మంది , పురుషులు 24, మహిళలు 22 ఎస్సీ: 2,685 మంది, పురుషులు 1,264, మహిళలు 1,421 బీసీ: 4,339 మంది , పురుషులు 2,136, మహిళలు 2,203 ఇతరులు: 13,776 మంది పురుషులు 6,952, మహిళలు 6,824 మొత్తం: 20,846 మంది , పురుషులు 10,376, మహిళలు 10,470, ఈ ఓటర్ల జాబితాలను సంబంధిత కార్యాలయాల్లో ఫారం--6లో ప్రచురించినట్లు గొల్లప్రోలు పురపాలక సంఘం కమిషనర్ దివిజ సంపతి వెల్లడించారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ఎమ్మెల్యే అమిలినేని

**మాజీ డీలర్, పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**



**కంబదూరు సెప్టెంబర్:21(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**సమస్యలతో ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టు తిరగకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పేర్కొన్నారు. సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, స్థానిక నాయకులతో కలసి ప్రజాధర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు.పూర్తి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పశువులు, గొర్రెలు, మేకలకు మేత ఆహారం కొరత ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా దీనిపై చర్చించనున్నారని పేర్కొన్నారు.ముస్లిం సోదరులకు సంబంధించి షాధికానకు స్థలం కేటాయించాలని కోరగా వెంటనే తహసీల్దార్ తో మాట్లాడి కేటాయించాలని తెలిపారు.మంద గ్రామానికి చెందిన మాజీ డీలర్ ఫేరాలాసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని 15,000 రూపాయలు, ఎస్ మహబూబ్ పీరా కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు అని తెలుసుకుని వారికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, తిప్పేస్వామి, సురేంద్ర, ఎర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాను జాతీయ కరువు విపత్తు జిల్లాగా ప్రకటించాలి.

**రైతాంగాన్ని, ప్రజలను కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి డిమాండ్.**



**గుంతకల్లు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లాను జాతీయ కరువు విపత్తు జిల్లాగా ప్రకటించి, కరువు పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్న జిల్లా రైతాంగాన్ని, ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సామూహిక దీక్షలు సోమవారం ప్రారంభించారు. సెప్టెంబర్ 21,22,23 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ సామూహి క దీక్షలకు సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తదితర అఖిలపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సామూహిక దీక్షలకు ముఖ్య అతిధిగా వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి పాల్గొని దీక్షల్లో పాల్గొంటున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తగిన వర్షాలు లేకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా కరువు పరిస్థితులతో తీవ్రంగా ప్రభావితమవుతోందని, పంటలు సాగు చేసిన రైతులు నీటి కొరత కారణం గా నష్టాలను ఎదుర్కొంటు న్నారని తెలిపారు. కరువు ప్రభావంతో వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోందని, రైతులకు సాగునీరు, తాగునీరు, పశువులకు అవసరమైన నీరు, మేత వంటి సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతపురం జిల్లాను జాతీయ కరువు విపత్తు జిల్లాగా ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కరువు కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, పంట నష్టపరిహారం, రుణ ఉపశమనం, సాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రైతాంగం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజకీయా లకు అతీతంగా అఖిలపక్షా ల ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న ఈ సామూహిక దీక్షలకు ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వాలని నైరుతి రెడ్డి పిలుపునిచ్చారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సామూహిక దీక్షలల్లో సీపీఐ,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# వేగేశ్వరపురంలో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

**తాళ్లపూడి, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి న్యూస్** వేగేశ్వరపురం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ ఆలయం వద్ద శ్రీ వీర అభయ గణపతి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లుగా నిర్విరామంగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులు ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ముందుగా గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.అనంతరం వినాయక విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో శోభాయాత్రగా ఘనంగా ఊరేగించారు.శోభాయాత్రకు ముందు భాగంలో పేరుగాంచిన పిప్పర బ్యాండు మేళం,కాళికాదేవి ట్రూప్ నృత్యాలు, జోకర్ బుడ్డోళ్ళ విన్యాసాలు ప్రత్యేక



ఆకర్షణగా నిలిచి భక్తి పాటలతో గ్రామమంతా సందడి వాతావరణం పండుగ శోభ నెలకొంది భక్తులు విగ్రహంపై పూలు చల్లుతూ, జై గణేష్ నినాదాలతో తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శ్రీ వీర అభయ గణపతి యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రనువిజయవంతం చేశారు. చివరగా సంప్రదాయబద్ధంగా గోదావరి నదిలో వినాయక



నిమజ్జనాన్ని పూర్తి చేశారు

# స్థానిక ఎన్నికల్లో కూటమిలో ఎవరికి అవకాశం వచ్చిన కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం





**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక మున్సిపల్ మరియు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి లో ఎవరికి అవకాశం వచ్చిన కూటమి తరపున కలిసికట్టుగా కూటమి నాయకులు, కార్యకర్తలు పనిచేసి కూటమి అభ్యర్థిని గెలిపించుకొని గుంతకల్లు నియోజకవర్గంలో కూటమి జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద గల పిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి గుంతకల్లు నియోజకవర్గం స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, మాజీ మంత్రివర్యులు ఎలక్షన్ అబ్జర్వర్ ఏరాసు ప్రతాపరెడ్డి మరియు గుంతకల్లు అబ్జర్వర్ హరి బాబు, కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మరియు ఎమ్మెల్యే తనయుడు మరియు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పోయిన ఐదు సంవత్సరాలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని అనేక కేసులకు ఎదురు నిలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపీట వేస్తామని వారికి చేయూతనిచ్చి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా కూటమిలో భాగంగా ఎవరికి అవకాశం వచ్చినా మనమందరం కలిసికట్టుగా ఉండి సర్పంచ్ మరియు ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను దగ్గరుండి గెలిపించుకోవా ల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం గుంతకల్లు నియోజకవర్గం లో మన కూటమి జెండా ఎగరేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. అనంతరం స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల అభిప్రాయపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌసల్ బిఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ పత్తి హిమబిందు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ ముస్తాన్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ తలారి మస్తానప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు గుణ, మండల అధ్యక్షులు రామన్న చౌదరి, మైనార్టీ నాయకులు గుదిరి మహమ్మద్ ఖాజా, ఫజ్లు, ఆటో ఖాజా మరియు గుంతకల్లు నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక క్యాన్సర్ వింగ్ ప్రారంభం

**: రోగులకు ఒకే చోట సమగ్ర వైద్య సేవలు**

**కాకినాడ, సెప్టెంబరు 21 (ప్రజా జ్యోతి)** క్యాన్సర్ మహమ్మారి తో పోరాడుతున్న రోగులకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే సంకల్పంతో కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్‌లో నూతన క్యాన్సర్ వింగ్‌ను అత్యంత ఘనంగా ప్రారంభించారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ నూతన విభాగాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ.. కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజలకు సుదూర ప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా స్థానికంగానే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో అభినందనీయమన్నారు. గతంలో క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలకు వెళ్ళవలసి వచ్చేదని, దీనివల్ల రోగులపై ఆర్థిక భారంతో పాటు మానసిక ఆందోళన కూడా పెరిగేదని గుర్తుచేశారు. ఇప్పుడు మెడికవర్ యాజమాన్యం ఒకే చోట అన్ని రకాల క్యాన్సర్ సేవలను తీసుకురావడం ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు పెద్ద ఉపశమనం లభించిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న లయన్ చిట్నీడి శ్రీనివాస్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దుగ్గన బాబ్జీ తదితరులు మాట్లాడుతూ.. క్యాన్సర్ బారిన పడిన వారికి అత్యాధునిక సాంకేతికతతో




కూడిన వైద్యం అందించడం ద్వారా వారి ఆయుష్షును పెంచవచ్చని అన్నారు. ఇంతటి మహత్తరమైన కార్యాన్ని చేపట్టిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మెడికవర్ కాకినాడ సెంటర్ హెడ్ ఎన్. అంజిబాబు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సదుపాయాల గురించి సమగ్రంగా వివరించారు. క్యాన్సర్ నిర్ధారణ దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలను ఒకే వేదికపై అందించే లక్ష్యంతోనే ఈ నూతన క్యాన్సర్ వింగ్‌ను తీర్చిదిద్దినట్లు ఆయన స్పష్టం చేశారు. మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, మరియు రేడియేషన్ ఆంకాలజీ విభాగాలను ఒకదానితో ఒకటి సమన్వయం చేస్తూ, రోగి పరిస్థితికి అనుగుణంగా మల్టీ-డిసిప్లినరీ విధానంలో అత్యుత్తమ చికిత్స అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ పృథ్వీ రాజ్, డాక్టర్ ప్రదీప్ భాస్కర్, డాక్టర్ సమంత్ కుమార్, డాక్టర్ శివ భరత్ తదితరులు



మాట్లాడుతూ.. సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయడం సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు. ఏమాత్రం అనుమానం ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని వారు ప్రజలకు సూచించారు.ఈ నూతన క్యాన్సర్ వింగ్ అందుబాటులోకి రావడంతో కేవలం కాకినాడ నగర ప్రజలకే కాకుండా, చుట్టుపక్కల ఉన్న గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కూడా అత్యాధునిక క్యాన్సర్ వైద్యం మరింత వేగంగా, సులభంగా అందనుంది.

## గన్నవరంలో విక్రమార్క యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

**ఎటపాక, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సోమవారం భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. విక్రమార్క యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఆహారాన్ని అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న విక్రమార్క యూత్ సభ్యులను గ్రామస్థులు అభినందించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# రైతు కన్నీళ్లు కనిపించడం లేదా? ప్యాపిలి, డోన్, బేతంచెర్లను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలి!




**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 21**కరువు కాటుతో రైతాంగం విలవిల -- ప్రభుత్వం ఇకనైనా మేల్కొని రూ.50 వేల పంట నష్టపరిహారం చెల్లించాలి! చెరువులకు హంద్రీ నీవా నీళ్లు ఇవ్వాల్సిందే -- రైతుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు! రైతులను ఆదుకోకపోతే ఉద్యమం ఉధృతం ప్యాపిలి నుంచే ప్రభుత్వానికి హెచ్చరిక! కరువు ప్రకటించడంలో ఎందుకీ నిర్లక్ష్యం? -- పంటలు పోయాయి.. రైతులు అప్పుల్లో కూరుకుపోయారు! రైతాంగాన్ని గాలికొదిలేస్తే సహించేది లేదు కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి! ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రగౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, డిమాండ్! ప్యాపిలి--డోన్--బేతంచెర్లను కరువు మండలాలుగా ప్రక టించాలి రైతులకు ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి హంద్రీ--నీవా నీటితో డోన్ నియోజకవర్గ చెరువులన్నీ నింపాలి సీపీఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీల సంయుక్త డిమాండ్ ప్యాపిలి: ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్యాపిలి, డోన్, బేతంచెర్ల ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని, వెంటనే ఈ ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ప్యాపిలి తహశీల్దార్ కార్యాల యం ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం తహశీల్దార్‌కు దీ భారతి గారికి సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కార్మికులు వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. హంద్రీ--నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నీటితో నింపాలని, ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేయడంతో పాటు, అవసరమైన రుణాలను రీషెడ్యూల్ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచి, రోజుకు రూ.600 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతాన్ని కరువు, విపత్తు ప్రభావిత ప్రాంతంగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని, పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి అర్హత కలిగిన ప్రతి రైతుకు త్వరితగతిన పరిహారం అందించాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు ప్రత్యేక ఉపశమన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి మహేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కార్యదర్శి మల్లికార్జున, రాజా మురళీకృష్ణ, బి. రఘు, బి. మల్లికార్జున్ రెడ్డి, కొండయ్య, బొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, కలచట్ల నాగరాజు, పి. వెంకటేష్, ఎం. పెద్దయ్య, మస్తాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర నాయుడు, నాగరాజు, ఆంజనేయులు, మనోహర్ ఏఐటీయూసీ, హమాలి సంఘం,తదితరులు పాల్గొన్నారు.

## మెలగనూర్ గ్రామంలో ఘనంగా 9వ పోషకాహార మాసోత్సవ కార్యక్రమం



**కౌతాళం,సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని మెలిగనూరు గ్రామంలో సోమవారం రోజున అంగన్వాడి కేంద్రంలో 9వ పోషకాహార మాసోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు,మరియు ఐదేళ్ల లోపు చిన్నారులలో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు సమతుల్యమైన, ప్రొటీన్లు మరియు సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని అందించడం అలాగే తక్కువ ఖర్చుతో ఇంట్లోనే లభించే ఆహార పదార్థాలతో ఎక్కువ పోషక విలువలు ఎలా పొందాలో మహిళలకు వివరించడం జరిగింది. చిన్నారుల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించడం గర్భిణుల నమోదు మరియు వారికి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం గర్భిణులకు సీమంతాలు మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించి, గర్భధారణ సమయంలో మరియు ఆ తర్వాత తీసుకోవాల్సిన పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,కిషోర్ బాలికలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సీలు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**వేలేరుపాడు : 21 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ ( శివరామ్ )**వేలేరుపాడు మండలానికి చెందిన కారం రమణి ఊపిరి తీత్తుల సమస్యతో జంగారెడ్డిగూడెం లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స చేయించు కుంటూ ఉంది, ఇదే విషయాన్ని టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు, అశోక్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ దృష్టికీ బాధిత కుటుంబీకులు తీసుకురాగా, వీరు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితులకు రూ.9 లక్షల 46 వేలు విలువైన ఎల్ వో సీ చెక్కులను అందించడం జరిగింది, అలాగే కొయ్యలగూడెం మండలానికి చెందిన పూలపాకుల సురేష్ కు రూ.5 లక్షల విలువైన ఎల్.ఓ.సీలను సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన క్యాంపు కార్యాలయం బర్రింకలపాడులో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేచినేని సంజయ్, కుడియం భాను, సోడే నాగేంద్ర, సవలం రాధా, పొడపాటి ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**: 'ఈగిల్' టీమ్**


**గొల్లప్రోలు బాయ్స్ హై స్కూల్‌లో 'బ్రేక్ ద సైలెన్స్' అవగాహన సదస్సు**



**గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈగిల్ టీమ్ పిలుపునిచ్చింది. సోమవారం గొల్లప్రోలు బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ఈగిల్ టీమ్ ఆధ్వర్యంలో 'బ్రేక్ ద సైలెన్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగిల్ టీమ్ సభ్యులు బి. సూర్య చక్ర మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, కుటుంబ జీవితాలు ఎలా ఛిన్నభిన్నమవుతాయో వివరించారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడానికి మౌనం వీడాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని దాచకుండా బాధ్యతగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే ఈగిల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం విద్యార్థులందరితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# బాపట్ల అభివృద్ధికి భారీ నిధులు

**మౌలిక వసతుల అభివృద్ధి పథకం కింద నిధుల మంజూరు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణ అభివృద్ధికి మరో భారీ నిధుల వరం లభించింది. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి పథకం కింద బాపట్ల పురపాలక సంఘానికి 29 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ నిధులతో పట్టణంలోని కీలక మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఈ నెల 22న కుప్పంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ప్రాజెక్టులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొననున్నారు. మంజూరైన 29 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి తదితర పనులు చేపట్టనున్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే అమృత్ 2.0 పథకం కింద బాపట్ల మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా, నీటి వనరుల అభివృద్ధి తదితర పనులకు 22 కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. తాజాగా మరో 29 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో ఈ ఏడాది వివిధ పథకాల ద్వారా బాపట్ల పురపాలక సంఘానికి 50 కోట్లకు పైగా నిధులు అందుబాటులోకి వచ్చినట్లు వివరించారు. ఈ నిధులతో చేపట్టే పనులు పూర్తయితే బాపట్ల పట్టణంలో రహదారులు, పార్కులు, వీధి దీపాలు, తాగునీటి వసతుల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశం ఉందని నరేంద్ర వర్మ అన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల పురపాలక సంఘానికి భారీగా నిధులు కేటాయించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# పొలంలోకి వెళ్లి రైతుల గోడు విన్న కలెక్టర్

**వర్షాభావంతో దెబ్బతిన్న వరి పంటల పరిశీలన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం**



**బాపట్ల సెప్టెంబరు 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కలెక్టరేట్ కార్యాలయానికే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ప్రాధాన్యత ఇస్తున్నారు. సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పి.వి.పాలెం మండలం సంగుపాలెం కోడూరు పరిధిలో వర్షాభావ పరిస్థితులతో దెబ్బతిన్న వరి పొలాలను రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పంట దెబ్బతిన్న తీరును రైతులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, సాగు సమయంలో ఎదురైన ఇబ్బందులు, నీటి లభ్యత తదితర అంశాలపై వివరాలు సేకరించారు. పంట నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో అంచనా వేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపిస్తారని రైతులకు తెలిపారు. ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, నేల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను పాటిస్తూ పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. సాగు చేసిన ప్రతి పంట వివరాన్ని రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించి ఈ-క్రాప్ బుకింగ్, ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం సంగుపాలెం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్. రైతులకు అందుతున్న సేవలు, వ్యవసాయ పథకాల అమలు, సిబ్బంది అందిస్తున్న సలహాలపై ఆరా తీశారు. రైతులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనతో తమ సమస్యను స్వయంగా విని, పంటలను పరిశీలించడం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో ఏ.హరికుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, తహశీల్దార్, ఎంపీడీవో, రైతు సేవా కేంద్రం, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు



**తాళ్లపూడి,సెప్టెంబర్21, ప్రజాజ్యోతి న్యూస్** తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడు నామా సూర్యచంద్రానికి ట్రై సైకిల్ ను అందజేశారు. రోజువారీ అవసరాలకు బయటకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న సూర్యచంద్రం పరిస్థితిని తెలుసుకున్న కొండబాబు వెంటనే స్పందించి సొంత ఖర్చులతో ట్రై సైకిల్ ను సమకూర్చారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సమాజంలో అందరూ దివ్యాంగులకు అండగా నిలవాలని వారికి అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ట్రై సైకిల్ అందుకున్న సూర్యచంద్రం ఆనందం వ్యక్తం చేస్తూ కొండబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు


## డీఎస్సీ నిరసనకు వెళ్తున్న కోన రఘుపతి అరెస్ట్



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలను నిరసిస్తూ విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి వెళ్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం బాపట్ల మండలం చుండూరుపల్లి వద్ద కోన రఘుపతి వాహనాన్ని పోలీసులు అడ్డుకుని ఆయనను అరెస్ట్ చేశారు. అనంతరం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డీఎస్సీ స్పోర్ట్స్ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపిస్తున్న వైఎస్సార్‌సీపీ, దీనిపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా కోన రఘుపతిని పోలీసులు అరెస్ట్ చేయడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాలపై ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం సమంజసమేనా? అంటూ ప్రశ్నించారు.

## ప్రమోషన్‌తో బాధ్యత పెరిగింది - ప్రజాసేవలో మరింత ముందుండాలి

**హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన నలుగురికి ఎస్పీ వకుల్ జిందాల్ అభినందనలు**



**గుంటూరు సెప్టెంబరు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గుంటూరు జిల్లా పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన నలుగురు సిబ్బంది సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పూలకుండీని అందజేశారు. ఈ నెల 16న హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన కలింత సతీష్‌బాబు, కానుకుర్తి రాధాకృష్ణ, మారసు రామకోటేశ్వరరావు, మాచ కళ్యాణ్ ఎస్పీని కలిసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ నూతనంగా పదోన్నతి పొందిన సిబ్బందికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా క్రమశిక్షణతో, మరింత కష్టపడి పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పాల్గొన్నారు.

## దేవరగట్టు మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాలకు ముహూర్తం ఖరారు

**అక్టోబర్ 15 నుంచి 25 వరకు బన్నీ ఉత్సవాలు**

**హోళగుంద, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్** -హోళగుంద మండల పరిధిలోని దేవరగట్టు శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ సేవా సంఘం సభ్యులు, భక్తులు,పురోహితుల ఆధ్వర్యంలో దేవరగట్టు దసరా బన్నీ ఉత్సవాలకు ముహూర్తం ఖరారు చేశారు. సాంప్రదాయాల ప్రకారం ప్రతి ఏడాది నిర్వహించే దసరా బన్నీ ఉత్సవాలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 15వ తేదీన గురువారం గణపతి పూజ, కంకణధారణ, నిశ్చితార్థం, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 21న విజయదశమి సందర్భంగా మంగళసూత్రధారణ, కల్యాణోత్సవం, జైత్రయాత్ర తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 22న స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అక్టోబర్ 23న పంచామృత స్నపనం,రుద్రాభిషేకం, బంగారు పుష్పార్చన, రథ సంస్కారం, సాయంత్రం 4 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## వైసీపీ నాయకులు చేకూరి సూరిబాబుకు మాజీ మంత్రి రంగనాధరాజు పరామర్శ.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూరి సూరిబాబు పితృవియోగం కలగటంతో రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సోమవారం పోడూరులోని సూరిబాబు నివాసానికి వచ్చి పరామర్శించారు. సూరిబాబు తండ్రి రామకృష్ణంరాజు మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామకృష్ణంరాజు చిత్రపటానికి రంగనాథ రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు.పోడూరు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు నర్సాపురం పార్లమెంట్ ఇన్చార్జి గూడూరి ఉమా బాల మండల వైసీపీ నాయకులు రుద్రరాజు శివాజీ రాజు పిల్లి నాగన్న శెట్టిబత్తుల సువర్ణ రాజు పోతుమూడి రామచంద్రరావు గుబ్బల వీరబ్రహ్మంగంటా గిరిబాబు పెదపాటి పెద్దిరాజు పితాని పండు బండి శ్రీనుకందికట్ల వెంకట్రావు రుద్రరాజు రాంబద్ర రాజు తదితరులు సూరిబాబు ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సాయి ఉమెన్ డిగ్రీ కాలేజీలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం




**గుంతకల్లు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ సహకారంతో ప్రగతి మైత్రి మహిళా సంఘం, గుంతకల్లు ఆధ్వర్యంలో, నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సాయి ఉమెన్ డిగ్రీ కాలేజీ, గుంతకల్లు లో ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సీ. క్యాంపెయిన్‌లో భాగంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థు లకు హెచ్ఐవీ/ ఎయిడ్స్ ఎలా సంక్రమిస్తుంది, ఎలా సంక్రమించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షత మరియు చిన్నచూ పు లేకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం గురించి అవగాహ న కల్పించారు. అలాగే హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి సంబంధం, లైంగిక వ్యాధు లు మరియు వాటికి అందు బాటులో ఉన్న చికిత్స, డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరం గా ఉండాలని, డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకు "నో" చెప్పాలని సూచించారు. అదేవిధంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ యాక్ట్--2017, ఏఆర్‌టీ (ఏఆర్టీ) మందులు, ఏపీశాక్స్ యాప్ మరి యు టోల్‌ఫ్రీ నంబర్ 1097 గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ తహసీల్దార్ వేంకటాచలపతి, రిటైర్డ్ ఎంఈఓ నారాయణస్వామి, నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నారాయణ నాయక్, కాలేజీ కరస్పాండెంట్ ప్రభాకర్, అధ్యాపకులు, ప్రాజెక్ట్ మేనేజర్ బొగ్గూరు రమేష్, ఔట్‌రీచ్ వర్కర్లు వి. లక్ష్మీదేవి, ఎల్లమ్మ, పీర్ ఎడ్యుకేటర్లు నాగలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొని హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన పొందారు.

## గెద్దాడ ఏకలవ్య కుటుంబానికి మాజీ మంత్రి రంగనాథరాజు పరామర్శ.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21**.గత వారం మృతి చెందిన మండల వైసీపీ యూత్ అధ్యక్షులు పండితవిల్లూరు సొసైటీ మాజీ అధ్యక్షులు గెద్దాడ ఏకలవ్య కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సోమవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరసాపురం పార్లమెంట్ ఇన్చార్జి శ గూడూరి ఉమా బాల పోడూరు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు మాజీ సర్పంచ్ ఇళ్ల లక్ష్మి చంద్రిక శ్రీనివాస్ ఎంపీటీసీ ఇందుకూరి వరహాలు రాజుగుబ్బల వీర బ్రహ్మం పోతుమూడి రామచంద్రావు సదమండ నాగరాజు తదితరులు రంగనాథరాజు వెంట ఉన్నారు.

## విఆర్ఏ ల సమ్మెకు మాల మహానాడు మద్దతు.



**ఆలమూరు సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి ఆరవ రోజుకు చేరింది.విఆర్ఏల సమ్మెకు ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చందర్రావు,ఆలమూరు మండల కార్యదర్శి జల్లి వెంకట్రావు మద్దతు తెలిపారు. విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.విఆర్ఏలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండేటి రామకృష్ణ,దాసి పోసియ్య,విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఉద్యోగులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి
- ప్రజలకు అవగాహన కల్పించి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- ఎంపీడీవో వాసుదేవరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** తుఫాన్ హెచ్చరికలు జారీ అవుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయి ఉద్యోగులంతా గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని పొందూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాహిని వాసుదేవరావు ఆదేశించారు. సోమవారం నాడు పొందూరు మండల పరిషత్ కార్యాలయంలో వి.బి.జి. రామ్‌జీ ఆధ్వర్యంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా యంత్రాంగం నుంచి తుఫాన్ హెచ్చరికలు అందుతున్నందున గ్రామ స్థాయిలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు. గ్రామాల్లో ప్రజలకు తుఫాన్ ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, ఎటువంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా సిబ్బంది విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని ఎంపీడీవో తెలిపారు.గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలని ,ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయ పనులు లేక రైతు కూలీలు, శ్రామికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీడీవో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తక్షణమే గ్రామాల్లో పనులు ప్రారంభించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి పనుల ద్వారా కూలీలకు పని కల్పించి, వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మధుసూదన రావు డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు ఈ.సి.టి. ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జూటూరు అల్ట్రాటెక్ సిమెంట్ సైడింగ్‌ను పరిశీలించిన పీసీఓఎం, వినీత్ కుమార్, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

### సాంకేతిక పరిజ్ఞానంతో సరుకు రవాణా సామర్థ్యం పెంపుపై దృష్టి



**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** దక్షిణ తీర రైల్వే పరిధిలోని గుంతకల్లు డివిజన్‌లో జూటూరు స్టేషన్‌కు అనుసంధానంగా ఉన్న ఎమ్మెస్ అల్ట్రాటెక్ సిమెంట్ ను దక్షిణ తీర రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పీసీఓఎం) వినీత్ కుమార్ మరియు గుంతకల్లు డివిజన్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా సైడింగ్‌లో జరుగుతున్న సరుకు లోడింగ్ పనితీరు, మౌలిక సదుపాయాలు, ప్లాంట్ విస్తరణకు సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా వినీత్ కుమార్ మాట్లాడుతూ గుంతకల్లు డివిజన్ సరుకు రవాణా పనితీరులో యుసిఎల్ జే సైడింగ్ అందిస్తున్న గణనీయమైన సేవలను అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత అభివృద్ధి, వేగవంతమైన రేక్ హ్యాండ్లింగ్ మరియు అవసరమైన మౌలిక సదుపాయాల పెంపు ద్వారా సైడింగ్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. జీ సైడింగ్ 01.06.2026 నుంచి 18.09.2026 వరకు 2.521 మిలియన్ టన్నుల సరుకును లోడ్ చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 13 శాతం వృద్ధిని నమోదు చేసింది. గుంతకల్ డివిజన్ మొత్తం ఆరిజినేటింగ్ ఫ్రైట్ లోడింగ్‌లో ఖజూజీ సైడింగ్ వాటా సుమారు 54 శాతంగా ఉండటం విశేషం. దీంతో డివిజన్ సరుకు రవాణా పనితీరులో ఈ సైడింగ్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతిపాదిత ప్లాంట్ విస్తరణను సమీక్షించిన లోడింగ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధారిత మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. రేక్ లోడింగ్‌లో ఖాళీ సమయాన్ని తగ్గించడం, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం, రేక్ హ్యాండ్లిం గ్‌కు పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, ఆటోమేటెడ్ మానిటరింగ్, ప్రిడిక్టివ్ ప్లానింగ్, రియల్ టైమ్ కోఆర్డినేషన్ మరియు లోడింగ్ మౌలిక సదుపాయాల సమర్థవంతమైన వినియోగం వంటి నూతన సాంకేతిక విధానాలను పరిశీలిం చాలని ప్లాంట్ యాజమాన్యానికి సూచించారు. పెరుగుతున్న లోడింగ్ సామర్థ్యాన్ని ఎటువంటి అదనపు ఆపరేషనల్ సమస్యలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు కొత్తతరంరేక్ ప్లేస్‌మెంట్ మరియు విత్‌డ్రాయల్ వ్యవస్థలను అభివృద్ధి చేయడంతో పాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రతిపాదిత ప్లాంట్ విస్తరణ పూర్తయిన అనంతరం సైడింగ్ రోజుకు 6.5 రేక్‌ల నుంచి 13 రేక్‌ల వరకు లోడింగ్ సామర్థ్యాన్ని పెంచుకోనుంది. అంటే ప్రస్తుత సామర్థ్యంతో పోలిస్తే లి100 శాతం పెరుగుదలలి నమోదుకా నుంది. అదే విధంగా సైడింగ్ మరియు జుతూరు స్టేషన్ మధ్య రోజువారీ రైలు కదలికలు 15 నుంచి 30 వరకు పెరిగే అవకాశం ఉంది. సరుకు రవాణాలో నిరంతర వృద్ధి సాధించేం దుకు పరిశ్రమ యాజమా న్యం కొత్త మార్కెట్ గమ్యస్థానాలను మరియు దీర్ఘదూర సరుకు రవాణా అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సిమెంట్ రవాణాకు అదనపు లాంగ్-లీడ్ ట్రాఫిక్‌ను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ లోడింగ్ లక్ష్యాలను సాధించడంతో పాటు రైల్వే--పరిశ్రమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. పర్యటన ద్వారా సామర్థ్య విస్తరణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, వేగవంత మైన సరుకు హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు కొత్త సరుకు రవాణా మార్కెట్ల గుర్తింపులిపై దక్షిణ కోస్తా రైల్వే చూపిస్తున్న నిరంతర దృష్టి ప్రతిబింబించింది. రైల్వే మరియు అల్ట్రాటెక్ సిమెంట్ మధ్య సమన్వ యంతో ఖజూజీ సైడింగ్‌లో సరుకు రవాణా సామర్థ్యం మరింత పెరగడంతో పాటు, గుంతకల్ డివిజన్ సరుకు రవాణా వృద్ధిలో ఈ సైడింగ్ పాత్ర మరింత బలోపేతం కానుంది. ఈ తనిఖీ మరియు చర్చల సందర్భంగా లిలిసీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ వీ. దినేష్ కుమార్,సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, రవి సామీ తదితర సీనియర్ రైల్వే అధికారులు మరియు అల్ట్రాటెక్ సిమెంట్ ప్రతినిధులు మరియు వెంట పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన చదలవాడ బాబీ

### --పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలానికి చెందిన రాజకీయ నాయకుడు, సామాజిక సేవకుడు చదలవాడ రాజ్ కుమార్ (బాబీ) జనసేన పార్టీలో చేరారు.సోమవారం పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు.సుమారు 25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న బాబీ వివిధ రాజకీయ,సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2003 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీలో నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు.2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏలేరు ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.2019 నుంచి 2024 వరకు కిర్లంపూడి కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా సేవలందించారు.2010 నుంచి 2025 వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో అసోసియేషన్ వైస్ చైర్మన్‌గా కొనసాగారు.కరోనా సమయంలో చలమలశెట్టి సునీల్ సహకారంతో ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం,ఇళ్లు నిర్మించి ఇవ్వడం, వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు ఇప్పించడం, వైద్య సదుపాయాలు కల్పించడం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేశారు.క్రీడల అభివృద్ధిలోనూ బాబీ తనవంతు పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో 2018, 2019, 2021 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు కట్టుబడి పనిచేయాలనే ఉద్దేశంతో జనసేనలో చేరినట్లు బాబీ తెలిపారు.కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సర్వేనెంబర్ 63 నందు స్వర్గీయ పోతరాజుకు చెందిన 40 సెంట్లు భూమిని కొనకొండ్ల మఠం గుర్నాథ్ స్వామి మరియు అతని కుమారులు కబ్జా

**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామంలో సర్వేనెంబర్ 63 నందు స్వర్గీయ పి రాజుకు చెందిన 7.51 భూమిలో 40 సెంట్లు భూమిని కొనకొండ్ల మఠం గుర్నాథ్ స్వామి మరియు అతని కుమారులు డాక్టర్ సద్గురు, జగద్గురు, గొల్ల సంజీవ అనే వ్యక్తులు భూమి కబ్జా చేసి ఆక్రమించి హద్దులు చెరిపివేసి ఫెన్సింగ్ వేసినారని స్వర్గీయ పోతరాజుకు చెందిన కుటుంబ సభ్యులు ఆర్డీవో కి ఫిర్యాదు చేయడమైనది. గతంలో ఈ భూమిపై ఎన్నోమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో విచారణ చేసిమఠం గురునాథ స్వామికి 2.60 సెంట్లు భూమి అనుభవంలో ఉన్నారని, అతనికి చెందిన 40 సెంట్లు భూమి డాక్టర్ వెంకటేష్ లు చెందిన ఆయుర్వేద కళాశాలకు ఇచ్చి వారికి అనుకూలంగా పెద్దల సమస్యలు భూమిని ఇవ్వడం జరిగింది. అయితే ఇటీవల ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భూమికి కొలతలు హద్దులు రెవెన్యూ వారి సమక్షంలో వే ఇరు వర్గాలకు న్యాయం చేయడం జరిగింది. అయితే ఇటీవల పోతుల రాజులు చెందిన భూమిలో 40 సెంట్ల భూమి తమదేని గురునాథ స్వామి కుమారులు మరియు శిష్యులు అందరూ కలిసి ముకుమ్మడిగా మాధవరావు పైన దాడి చేసి ఆ భూములు చుట్టుపక్కల ఫెన్సింగ్ వేసి చెట్లు నాటడం జరిగినది. ఈ విషయంపై ఎస్పీ గారికి గ్రీవెన్స్ ద్వారా కేసు నమోదు చేయాలని రాతపూర్వకంగా తెలపడమైనది. డిఎస్పి దీనిపై విచారణ చేసి సర్వే నివేదిక ఆధారంగా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలపడం అయినది. వీటిపై మరియు గురునాథ్ స్వామి మరోసారి సర్వే చేయాలని ఆ భూమి తమ దేనిని రెవెన్యూ వారిని ఆశ్రయించడం జరిగినది. అయితే డాక్టర్ వెంకటేశులు అదే భూమిలో దాదాపు రెండున్నర ఎకరంలభూమి ని గురునాథ్ స్వామికి అక్కడ ఆశ్రమం కట్టాలని ,అనాధలకు సహాయకారిగా ఉండాలని భూమిని ఉచితంగా ఇచ్చానని అయితే అతను స్వలాభం కోసం అక్కడ ఫార్మా హౌస్ కట్టి ఇతర కార్యకలాపాలకు వినియోగించుకోవడం వలన మనస్థాపం చెంది ఆ భూమి ఎట్టి పరిస్థితులలో అన్యాకాంతం చేయకూడదని గురునాథ్ స్వామికి ఎన్నో మార్లు తెలిపిన లెక్క చేయలేదు. కానీ రైతు కుటుంబాలను చెందిన వారికి 40 సెంట్లు భూమి వారిదేరని ఇందులో గురునాథ స్వామికి సంబంధం లేదని,ఆయనకు రావాల్సిన భూమి మేము ఇవ్వగలమని పెద్దమనుషుల ద్వారా తెలియజేశారు. దీనిపై గురునాథ స్వామి సంతృప్తి చెందకుండా అసాంఘి క శక్తులతో చేతులు కలిపి, ఎక్కువ డబ్బు డిమాండ్ చేస్తూ ఆయుష్ కళాశాల ప్రాంతంలో భయభ్రాంతులకు గురిచేస్తూ వారి శిష్యుల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు చుట్టుపక్కల వారు తెలియజేస్తున్నారు. గురునాథ్ స్వామి పై గతములో ఎన్నో ఆరోపణలు,కేసులు నమోదు అయినట్లు మీడియాలో ఇటీవల తెలిసింది. దీనిపై సమగ్ర విచారణ చేసి గుర్నాథ్ స్వామి చెందిన వ్యక్తుల పైన వారి కొడుకులు పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, హేతువాద సంఘం మరియు ఇతరులు అభిప్రాయపడుతున్నారు.

## ఎంపీపీ రైస్ లో మాజీ సర్పంచ్ శ్రీరాములు



**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో కసరత్తుకు అభ్యర్థుల సంబంధించి అభిప్రాయా లను తెలుసుకునేందుకు సోమ వారం గుంతకల్లు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద గల పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో గుంత కల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనంతపు రం జిల్లా ఎన్నికల పరిశీలికు డు, టిడిపి మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో టిడిపి తరఫున ఎంపీపీ గా తాను పోటీ చేయాలనుకుంట్లు దోనిముక్కల మాజీ సర్పంచ్ శ్రీరాములు తన అభిప్రాయ దరఖాస్తులను ఎమ్మెల్యే కు, ఏరాసు ప్రతాపరెడ్డి కి అందజేశారు. ధోనిముక్కల మాజీ సర్పంచ్ శ్రీరాములు 2019 ఎన్నికలలో గత ప్రభుత్వాన్ని ఎదుర్కొని టిడిపి సానుభూతి సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల మన్నలు పొందుతూ మంచి సర్పంచ్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజల మన్నులతో మరింత ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రానున్న గుంతకల్లు మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) టిడిపి సానుభూతిపరుడుగా తనకు అవకాశం కల్పించాలని మాజీ సర్పంచ్ శ్రీరాములు తన అభిప్రాయ దరఖాస్తును ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా నాయకులు ఏరాసు ప్రతాపరెడ్డి, పూల నాగరాజు లకు అందించారు.

## లింగంపర్తిలో ఘనంగా వరసిద్ధి వినాయకుడి మహా అన్నసమారాధన

**3 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని గానుగ చెట్టు వీధిలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిది రోజులుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి నిత్య పూజలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎనిమిదో రోజు మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లింగంపర్తి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.సుమారు 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఉత్సవాల్లో భాగంగా పదకొండో రోజైన గురువారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,స్థానిక నాయకులు బ్యాంకు రాజు,వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గెద్దాడ కుటుంబ సభ్యులను పరామర్శించిన వంటిపల్లి సతీష్.



**ఆలమూరు సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ రామాలయం కాలనీలో గెద్దాడ శ్రీను,సోదరుడు వీరబాబుల మాతృమూర్తి గెద్దాడ మంగాయమ్మ గత కొంతకాలంగా ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఈమధ్య మృతి చెందారు.సోమవారం శ్రీను కుటుంబ సభ్యులను ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ పరామర్శించి, ఆమె మృతికి సంతాపం తెలియజేసి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గెద్దాడ శ్రీను వీరబాబు కుటుంబ సభ్యులు ఎంతో కాలంగా తెలిసినవారని, టిడిపి పార్టీతో ఈ కుటుంబసభ్యులకు ఎంతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయని అన్నారు.ఏ అవసరత ఉన్న మేమున్నామని సతీష్ శ్రీను కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వరుపుల సుబ్బారావు

**--మాజీ ఎమ్మెల్యే సుబ్బారావుని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**-- ఆయనతో పాటు జనసేనలో చేరిన కుమారులు సూరిబాబు,రాజబాబు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే,సీనియర్ రాజకీయ నాయకుడు వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు.సోమవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పిఠాపురంలో ఆయన జనసేన కండువా కప్పుకున్నారు.1983లో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వరుపుల సుబ్బారావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎన్నికల బరిలో నిలిచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున,2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా కూడా పనిచేశారు.పార్టీలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ అజాతశత్రువుగా గుర్తింపు పొందారు.2024లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రత్తిపాడు నుంచి పోటీ చేసిన ఆయన,తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు.ఆయనతో పాటు కుమారులు వరుపుల సుబ్బారావు, వరుపుల రాజబాబు, కత్తిపూడికి చెందిన గాబు కృష్ణ జనసేనలో చేరారు. కూటమి చేస్తున్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు సుబ్బారావు తెలిపారు.. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ చేరికలు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల బాబు ఆధ్వర్యంలో జరిగాయి.

# బోర్ రిపేర్ చేయించండి బాబోయ్



**గోపవరం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్.........** గోపవరం ఎంపిడిఓ కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ నిరసన ..గోపవరం మండల పరిధిలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తాగటానికి నీళ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, పాఠశాల లో చెడిపోయిన బోరును వెంటనే రిపేరు చేయించాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం బద్వేలులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపవరం మండలంలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బోరు చెడిపోయి 20 రోజులు కావస్తున్నదని, దీంతో విద్యార్థులు తాగటానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నార న్నారు. ఈ విషయంపై ఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి రాతపూర్వకంగా తెలియ జేస్తూ, బోర్ ను తక్షణమే రిపేరు చేయించాలని కోరినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. బోరును మరమ్మత్తుచేయించడంలో అలసత్వం వహించడం అధికారుల కు తగదన్నారు. అధికారుల వైఖరి వల్ల ప్రాథమిక స్థాయి విద్యార్థులు తాగటానికి నీళ్లు లేక భోజన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి బోర్ రిపేరు చేయించి విద్యార్థులకు తాగు నీటి వసతిని కల్పించాలని వారు కోరారు. దీంతోపాటు పి.పి కుంటలోని పాఠశాలలో కూడా తాగు నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అధికారులు తక్షణం స్పందించి నీటి సమస్యను పరిష్కరించకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ ఎస్కే ఫాతిమా పట్టణ ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శి సుధాకర్ నాయకులు విజయ్, నిహార్, హర్షిత్, సన్నీ, యూనస్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక దురాచారాలపై పోరాడిన సంఘసంస్కర్త గురజాడ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21.** ఆధునికతకు ఆద్యుడుగా, సాంఘిక దురాచారాలపై పోరాడి పలు సంస్కరణలను తీసుకొచ్చిన సంఘసంస్కర్త గురజాడ అప్పారావు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారని విశ్రాంత ఉపాధ్యాయుడు పాలకొల్లు శాఖా గ్రంథాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే పేర్కొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రంథాలయంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. తొలుత గురజాడ చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోఖలే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా గురజాడ నిర్వహించిన పలు సేవలను కొనియాడారు. విశాఖపట్నంలో 1862 సెప్టెంబర్ 21వ తేదీన జన్మించిన గురజాడ 1915 నవంబర్ 30వ తేదీన విజయనగరంలో కన్నుమూశారు. మేధావులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంథిక భాష నుండి సామాన్యులకు అర్థమయ్యే వ్యవహారిక భాషను తొలిసారిగా పరిచయం చేస్తూ ఆధునీకతకు ఆద్యుడుగా పేరు పొందారని గోఖలే అన్నారు. 1883లో రచించిన సారంగధర, 1892లో రచించిన కన్యాశుల్కం నాటకాలు ప్రజల్లో చైతన్యం కలిగించాయన్నారు. 1910లో రచించిన దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్నా.. వట్టి మాటలు కట్టిబెట్టోయ్.. గట్టిమేల్ తలపెట్టవోయ్ గేయం తెలుగులో అత్యంత ప్రసిద్ధమైన దేశభక్తి గేయంగా ప్రాచుర్యం పొందిందని, దేశభక్తిని చాటడంతోపాటు మానవతా దృక్పథం తో చాటి చెప్పిన గొప్ప రచయిత గురజాడ అప్పారావు సేవలు చిరస్మరణీయమని గోపాలకృష్ణ గోఖలే తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి సభ్యులు మజ్జి సన్యాసినాయుడు, కొప్పినీడి కళ్యాణ్ కుమార్, సరిదే మాధవి,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి పొందూరు మండలశీలో సోమవారం పలు ఆత్మీయ పరామర్శలలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. పొందూరు మండలం కోటిపల్లి గ్రామంలో లోట్టి నారాయణమ్మ ఇటీవల మృతి చెందారు. గోరింట గ్రామంలో కూన సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు..ఆయా కుటుంబాలను పరామర్శించారు.అదేవిధంగా అచ్చిపోలివలస గ్రామంలో గురుగుబెల్లి కృష్ణారావు ఇటీవల మృతి చెందారు ఆ కుటుంబాన్ని తమ్మినేని సీతారాం పరామర్శించారు. బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాడాన వెంకట కృష్ణ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నందలూరులో అత్యధిక ధరకు రూ.1,30,000లకు వినాయకుని లడ్డూ దక్కించుకున్న కొట్టే మణెమ్మ వాల కుమారుడు కొట్టే శ్రీహరి




**నందలూరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** నందలూరు మండలంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే బ్రాహ్మణ వీధి వినాయక మండపం వద్ద “డిజి గణేష్ కమిటీ” ఆధ్వర్యంలో వినాయకుని లడ్డూ వేలం పాటను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేకంగా ఉంచిన 21 కేజీల మహా లడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు.ఈ వేలం పాటలో రాజంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి మాతృమూర్తి కొట్టే మణెమ్మ రూ.1,30,000లకు వేలం పాడి మహా గణపతి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతంలో ఈ లడ్డూను దక్కించుకున్న వారికి విశేషమైన శుభాలు జరగడంతో భక్తులు ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి చూపినట్లు నిర్వహకులు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోనే భారీ ధరకు అమ్ముడయ్యే లడ్డూలలో ఇది ఒకటని, నందలూరు మండలంలో దీనికి విశేష ప్రాముఖ్యత ఉందని వారు వెల్లడించారు.వేలం పాట అనంతరం లడ్డూను సాధించిన కొట్టే మణెమ్మను, వారి కుమారుడు కొట్టే శ్రీహరిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ ఊరేగింపుగా వారి ఇంటి వరకు వెళ్లి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొట్టే శ్రీహరి మాట్లాడుతూ “మా కుటుంబం ఈ పవిత్రమైన లడ్డూను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, విఘ్నేశ్వర భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మదనపల్లిలో ఆర్టీసీ డిపిటిఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**కలెక్టర్‌కు ఏఐటీయూసీ వినతి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**




**మదనపల్లి సెప్టెంబర్ 21** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో ఆర్టీసీ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు (డిపిటిఓ/డీటీసీ ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడి సుమారు తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికీ ఆర్టీసీకి సంబంధించిన డిపిటిఓ/డీటీసీ కార్యాలయం మాత్రం ఇక్కడ ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, డ్రైవర్లు, ఇతర వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మదనపల్లి చుట్టుపక్కల మండలాలు, గ్రామాలకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉందని, ఆర్టీసీ మరియు రవాణాకు సంబంధించిన వివిధ పనుల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని పేర్కొన్నారు.జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని ముఖ్యమైన కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా మదనపల్లిలో డిపిటిఓ/డీటీసీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు, కార్మికులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులతో సంప్రదించి మదనపల్లిలో కార్యాలయం ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల రవాణా సమస్యల పరిష్కారానికి, ఆర్టీసీ కార్మికులు మరియు వాహనదారులకు పరిపాలనా సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి ఈ కార్యాలయం ఏర్పాటు ఎంతో అవసరమని సాంబశివ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సి.ఏ బాబు, ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గజపతి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

# సరుబుజ్జిలి జంక్షన్‌కు మహర్దశ









**- రూ.13.46 కోట్లతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తి ప్రారంభించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్**

**సరుబుజ్జిలి , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. అలికాం--బత్తిలి, జగన్నాధపురం--సరుబుజ్జిలి మార్గాల్లో రూ.13.46 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ రహదారిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సరుబుజ్జిలి జంక్షన్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ప్రజా సేవలను, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. నాలుగు లైన్ల రహదారి అందుబాటులోకి రావడంతో సరుబుజ్జిలి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాహనాల రాకపోకలకు సౌలభ్యం కలగనుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్య కార్యకలాపాలకు ఈ రహదారి ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆమదాలవలస నియోజకవర్గంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ,డి.సి.సి.బి చైర్మెన్ శివాల సూర్యం మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వ ప్రసాద్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ ,మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత ,ఎస్.సి పి సత్యన్నారాయణ ,ఈ.ఈ కె.వి ప్రసాద్ డి.ఈ ఆర్ గణపతి రావు ఆర్. ఎం.బి జె.ఈ ఆంజనేయ నాయక్ ,నందివాడ గోవింద , అంబళ్ళ రాంబాబు ,తమ్మినేని చంద్రశేఖర్ ,టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పొందూరు మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైన్ షాప్‌ను ఊరి చివరకు తరలించాలి

**బస్టాండ్, చర్చి, బాలికల హాస్టల్ సమీపంలో ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు**

**గ్రామసభలో తీర్మానం.. ఉన్నతాధికారులకు నివేదిస్తానన్న ఎంపీడీవో**



**కూనవరం సెప్టెంబర్ 21. ప్రజా జ్యోతి** కూనవరం గ్రామంలో ప్రస్తుతం కొనసాగుతున్న వైన్ షాప్‌ను జనసంచారం లేని ఊరి చివర ప్రాంతానికి తరలించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జనసేన నాయకులు దాసరి నరేంద్ర, బండారు సాంబశివ, మల్లంపల్లి హేమంత్‌లు ఎంపీడీవో జగన్నాధరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న వైన్ షాప్ బస్టాండ్, చర్చి, బాలికల హాస్టల్ తదితర ప్రాంతాలకు సమీపంలో, ప్రధాన రహదారిపై ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, వాహనదారులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చర్చికి వచ్చే భక్తులకు అసౌకర్యంగా మారిందని పేర్కొన్నారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైన్ షాప్‌ను ప్రస్తుత ప్రాంతం నుంచి తొలగించి, జనసంచారం తక్కువగా ఉండే ఊరి చివర ఏర్పాటు చేయాలని కోరారు. వైన్ షాపుల రెన్యూవల్‌కు సంబంధించి నిర్వహించిన గ్రామసభలో ఇదే అంశంపై తీర్మానం చేయడం జరిగింది.గ్రామసభలో చేసిన తీర్మానాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తానని ఎంపీడీవో జగన్నాధరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు, వైసీపీ నాయకులు కొమ్మాని మోహన్‌రావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, కొమ్మాని సునీతతో పాటు టేకులబోరు, కూనవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.64.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీచేసిన మంత్రి నిమ్మల



**పాలకొల్లు. ప్రజాజ్యోతి సెప్టెంబర్ 21.** పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమ వారం సాయంత్రం పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 129 మంది లబ్ధిదారులకు రూ.64.65 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన కూటమి నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో వారం వారం లక్షలాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఈ రెండేళ్లలో మొత్తంగా రూ .17.60 కోట్లు ఇచ్చామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కోసం ప్రజలు ఒక్కసారి తన కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే.. ఆ తర్వాత దరఖాస్తు ప్రక్రియ, సంబంధిత అధికారులతో సమన్వయం తదితర అంశాలపై తానే శ్రమించి, మంజూరు అయిన తర్వాత లబ్ధిదారులను పిలిచి చెక్కులు అందిస్తున్నానని మంత్రి తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు వైద్య ఖర్చులు మరో భారంగా మారకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా వీలైనంత త్వరగా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గత గొడ్డల పార్టీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అమలకు నోచుకోలేదని, పాలకొల్లులో పార్టీ నాయకులకు దరఖాస్తు చేసుకున్న తర్వాత సాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, కొందరు పార్టీ నాయకులు సైతం దరఖాస్తుదారులను డ్రెయిన్లు రోడ్లు వెంబడి పడేసే స్థాయిలో వ్యవహరించారని ఆరోపించారు.ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వస్తే వాటిని పరిష్కరించే బాధ్యతను తీసుకుంటున్నామని చెప్పారు.ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడమే తన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.నియోజకవర్గ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు కర్నూలు లో గణేష్ నిమజ్జనం..

**శోభాయాత్ర మార్గాలను కాలినడకన పర్యటించి పరిశీలించిన...**

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**



**కర్నూలు సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి, స్టాఫ్ రిపోర్టు )** కర్నూలు నగరంలో నిర్వహించనున్న గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని రాంబొట్ల దేవాలయంలో కొలువైన గణపతిని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు దర్శించుకుని సోమవారం పూజలు నిర్వహించారు.అనంతరం రాంబొట్ల దేవాలయం నుంచి అమ్మవారి శాల వరకు ఎస్పీ గారు కాలినడకన పర్యటించి, గణేష్ విగ్రహాల ఊరేగింపు, శోభాయాత్ర జరిగే మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు ఎస్పీ గారు దిశానిర్దేశాలు జారీ చేశారు.నిమజ్జనోత్సవం పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీ గారితో పాటు కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, సీఐలు మధుసూదన్ రావు,కేశవరెడ్డి, మారుతి శంకర్, విక్రమ సింహా, శ్రీధర్,శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం ప్రారంభించిన యుఈఈఏప నాయకులు



**దువ్వూరు,సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి )** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కామ్రేడ్ శ్రీ హరి 92 వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక సబ్ స్టేషన్ వెలుపల డిస్కం అధ్యక్షుడు ఎన్. శివ శంకర్,జిల్లా గౌరవ అధ్యక్షులు కామనూరు శ్రీనివాసుల రెడ్డి, శిలా ఫలకం మరియు పతకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, కామ్రేడ్ శ్రీ హరి సి ఐ టి యు అనుబంధంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ను 1989 లో స్థాపించారని, వారి ఆశయాల మేరకు, యూనియన్ అభివృద్ధి కోసం, అలాగే విద్యుత్ సంస్థల పరిరక్షణ కోసం, వినియోగదారుల మెరుగైన సేవల కోసం యూనియన్ పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగ సుబ్బయ్య మాట్లాడుతూ, వెంటనే వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రామ్మోహన్ ఆద్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.వి.సురేంద్ర బాబు,నాగ మల్లయ్య, డివిజన్ నాయకులు రమణ, వరదా రెడ్డి,శివరాం,జయసింహ,నరేష్,శివ తేజ, శ్రీనివాసుల రెడ్డి, తాహిర్ భాష,దువ్వూరు సెక్షన్ నాయకులు పాల్గొన్నారు.

## 164వ గురజాడ అప్పారావు జయంతి ఘనంగా జరిగింది




**కర్నూలు సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి,స్టాఫ్ రిపోర్టర్ )** కర్నూలు, ఓర్వకల్లు, కోడుమూరు ఈ మూడు మండలాలలో, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, ప్రముఖ కవి, రచయిత, సంఘసంస్కర్త, శ్రీ గురుజాడ అప్పారావు గారు జయంతి నిర్వహించబడింది. ముఖ్యంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల,లొద్దిపల్లి గ్రామం నందు,జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు,బీ.డీ సుధీర్ రాజు గారి ఆధ్వర్యంలో,గురజాడ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి.గారు ఆప్తమాలజీ డాక్టర్ వీరు జన విజ్ఞాన వేదిక గురించి తెలియజేశారు.అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు బాలవర్ధి సార్,ఉపాధ్యాయులు సుధాకర్ గారు విద్యార్థులకు విపులంగా తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య ,మాధవరావు, గారు కృష్ణయ్య సారు విజయ భాస్కర్ సారు నాగరాజు గారు విద్యార్థులు పాల్గొన్నారు. కర్నూల్ లక్ష్మీ నగర వికాస్ హై స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో, గురజాడ అప్పారావు గారి జన్మదిన వేడుకలు జరిగినవి.ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక మాజీ జిల్లా అధ్యక్షుడు రఘు బాబు గారు, మరియు పాఠశాల కరస్పాండెంట్ మరియు లక్ష్మీ నగర్ వాసులు ఎల్లా గౌడ్ గారు వెంకటేశ్వర గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు కోడుమూరు నందు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సత్యం హైస్కూల్ నందు గురజాడ జయంతిని బాగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం కోడుమూరు మండల అధ్యక్షుడు నాగరాజు పాఠశాల కరస్పాండెంట్ గారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## హార్ట్ ఫౌండేషన్ సేవలు విస్తరించాలి

**మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ. వెంకటేష్ గారు**




**కర్నూలు, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి, స్టాఫ్ రిపోర్టర్)** కర్నూలులో పాతికేళ్లుగా వైద్యరంగంలో అనేక సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సంస్థ తన సేవలను మరింతగా విస్తృతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు.వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రత్యేక పోస్టర్ ను ఆయన తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్న సూక్తిని నిజం చేసేలా హార్ట్ ఫౌండేషన్ సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తీ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని,అప్పుడే బలమైన సమాజం ఏర్పడుతుందని టీజీ వెంకటేష్ అన్నారు.డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్,హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ 2002 లో తాము ప్రారంభించిన హార్ట్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో వైద్యపరమైన అవగాహన సదస్సులు నిర్వహించామని చెప్పారు. పోలీసులకు,పాత్రికేయులకు, మున్సిపల్ ఉద్యోగులకు పలుమార్లు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని చెప్పారు.వివిధ విభాగాల్లో విశిష్ట సేవలందించిన సూపర్ స్పెషలిస్ట్ వైద్యులకు 2005 నుండి ప్రతి యేటా వరల్డ్ హార్ట్ డే నాడు అవుట్-స్టాండింగ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును తమ సంస్థ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 29 న కర్నూలు హెల్త్ క్లబ్ లో నిర్వహించబోయే వరల్డ్ హార్ట్ డే కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డా.ప్రసాద్ లాల్ కు ఈ అవార్డును టీజీ వెంకటేష్ గారి చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. కర్నూలు హార్ట్ ఫౌండేషన్ టీజీ వెంకటేష్ గారి సహాయ, సహకారాలతోనే ఈ స్థాయికి చేరిందని డా.చంద్రశేఖర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.భవాని ప్రసాద్, హార్ట్ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు నాగేశ్వరబాబు, సుస్వరం వాసు పాల్గొన్నారు.

# కరువు నుంచి అన్నదాతలను కాపాడాలి

**అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి.**








**గాలివీడు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** అకాల, వర్షాల లేమితో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గాలివీడు మండలంలోని గోరాం చెరువు గ్రామం, పెద్దపల్లి పరిధిలో ఆయన పర్యటించి టమోటో, వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ రైతు రెండు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంట కాయకు గింజపట్టే సమయంలో నీరు అందక ఎండిపోతున్న పరిస్థితిని పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌పై ఆశతో అరకొరగా కురిసిన వర్షాలకు రైతులు పంటలు సాగుచేసినప్పటికి ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో బావులు, బోర్లలో నీరు అడుగంటిపోయిందని రైతులు రంగారెడ్డికి వివరించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో టమోటా, వేరుశనగ, వరి తదితర పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని, మరికొన్ని పంటలు నేలకు ఒరిగే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన రంగారెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పంటల సాగు కోసం రైతులు అప్పులుచేసి పెట్టుబడులుపెట్టినప్పటికి దిగుబడి లేకపోవడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడం, పంట నష్టాలు, అప్పుల భారం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక కరువుప్యాకేజీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావం, ఇతర ప్రకృతి పరిస్థితుల వల్ల నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల బీమా పరిహారం అందించాలని కోరారు. రైతులు తీసుకున్న రుణాలకు ఉపశమనం కల్పించడంతో పాటు తిరిగి పంటల సాగుకు కొత్త రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని రంగారెడ్డి అన్నారు. రైతుల పంట నష్టాలను వెంటనే అంచనా వేసి తగిన పరిహారం అందించాలని ఆయన కోరారు.

# 600 ఎకరాల ప్రభుత్వ భూములపై ఎమ్మెల్యే మౌనం వీడాలి

**ప్రతిపక్షంలో ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాటా?**

**లోకాయుక్త ఆదేశాలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం : మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య ధ్వజం**




**మదనపల్లె సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, అక్రమ లేఅవుట్లు, ఆయిల్‌సీడ్ భూముల వ్యవహారాలు, దళితులకు కేటాయించిన భూముల పరిరక్షణపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మౌనం వీడాలని మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ భూములపై పోరాడిన ఎమ్మెల్యే.. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే అంశాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రయ్య మాట్లాడుతూ.. పీలేరు పరిధిలో సుమారు 600 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయనే ఆరోపణలపై గతంలో రెవెన్యూ అధికారులు సర్వేలు నిర్వహించినట్లు తెలిపారు. బోడుమల్లవారిపల్లి, దొడ్డిపల్లి, ముదుపుల, వేముల, ఎర్రగుంట్లపల్లి తదితర ప్రాంతాల్లో భూములపై సర్వేలు జరిగినట్లు చెప్పారు.ఈ వ్యవహారంపై అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి లోకాయుక్తను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు చంద్రయ్య పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన "అప్పట్లో లేవనెత్తిన 600 ఎకరాల ప్రభుత్వ భూముల అంశంపై ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని నిలదీశారు.వైసీపీ--టీడీపీ మధ్య లోపాయికారీ ఒప్పందమా? ప్రభుత్వ భూముల అంశంపై గతంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్న రాజకీయ పక్షాలు ప్రస్తుతం ఈ వ్యవహారంపై మౌనం వహిస్తున్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని చంద్రయ్య అన్నారు. అయితే ఈ ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందుంచాలని, లేదంటే సంబంధిత భూములపై అధికారిక రికార్డులతో వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ భూములను కాపాడుతామని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే భూములపై ఎందుకు నోరు మెదపడం లేదు? 600 ఎకరాల భూముల విషయంలో ఇప్పటివరకు ఏం జరిగింది? ఎవరిపై చర్యలు తీసుకున్నారు? ఎంత భూమి ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది? ప్రజలకు సమాధానం చెప్పాలి" అని చంద్రయ్య డిమాండ్ చేశారు. లోకాయుక్త ఆదేశాలు కాగితాలకే పరిమితమా? పీలేరు మండలం, పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లు, భూముల వినియోగ మార్పిడి, ఆక్రమణలకు సంబంధించి లోకాయుక్తలో ఫిర్యాదులు నమోదై విచారణ జరిగినట్లు చంద్రయ్య తెలిపారు.2022 ఏప్రిల్‌లో డిప్యూటీ డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్), డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్) స్థాయిలో నివేదికలు సమర్పించారని పేర్కొన్నారు. పీలేరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 93లో 0.050 ఎకరాల భూమికి సంబంధించిన ఆక్రమణ, ప్రహరీ గోడ నిర్మాణ అంశం విచారణలో ప్రస్తావించబడిందన్నారు. దొడ్డిపల్లి పరిధిలోని పలు సర్వే నంబర్లలో లేఅవుట్లకు సంబంధించిన అనుమతుల అంశాలు కూడా పరిశీలించబడ్డాయని తెలిపారు."లోకాయుక్త విచారణ జరిగి అధికారులకు ఆదేశాలు వచ్చిన తర్వాత కూడా చర్యలు ఎందుకు కనిపించడం లేదు? లోకాయుక్త ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయా? అధికారులు వెంటనే రికార్డులను బయటకు తీసి వాస్తవాలను ప్రజలకు చెప్పాలి" అని చంద్రయ్య డిమాండ్ చేశారు.దళితుల ఇళ్లపై కఠినత్వం.. ఆక్రమణలపై మౌనం ఎందుకు? కేవీపల్లి మండలంలో దళిత కుటుంబాలకు కేటాయించిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పుడు, ప్రభుత్వ భూములు, చెరువులు, దళితుల స్మశానవాటికలు ఆక్రమణకు గురయ్యాయనే ఆరోపణలపై కూడా అదే స్థాయిలో చర్యలు తీసుకోవాలని చంద్రయ్య అన్నారు."పేద దళితుడు ఇల్లు కట్టుకుంటే నిబంధనలు గుర్తొస్తాయి. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో మాత్రం అదే నిబంధనలు ఎందుకు కనిపించవు? చట్టం అందరికీ సమానంగా అమలు చేయాలి" అని అన్నారు.అంబేద్కర్ భవనానికి కేటాయించినట్లు చెబుతున్న ప్రభుత్వ స్థలం, ఆయిల్‌సీడ్ భూములు, దళితులకు కేటాయించిన భూములు తదితర అంశాలపై ప్రత్యేక విచారణ చేపట్టాలని కోరారు.చర్యలు లేకపోతే ఉద్యమం పీలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల వ్యవహారంపై జిల్లా యంత్రాంగం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలని చంద్రయ్య డిమాండ్ చేశారు.600 ఎకరాల ప్రభుత్వ భూముల అంశం, లోకాయుక్త విచారణలు, అక్రమ లేఅవుట్లు, ఆయిల్‌సీడ్ భూములు, దళితుల భూముల పరిరక్షణపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే దళిత, గిరిజన, బహుజన సంఘాలను ఐక్యం చేసి పీలేరు నియోజకవర్గంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య హెచ్చరించారు.

# పదవులు ముగిసినా.. ప్రజాసేవకు విరామం లేదు!



**రామాపురం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** రామాపురం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు వైఎస్సార్ సిపి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ మోహన్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పదవులు తాత్కాలికమైనవని.. ప్రజల కోసం చేసిన సేవలే శాశ్వతంగా నిలిచిపోతాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రామాపురం మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి తో పాటు మాజీ ఎంఎల్‌ఏ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, ఎంపీపీ విజయలక్ష్మి జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులను శ్రీకాంత్‌రెడ్డి, గడికోట మోహన్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నమ్మి అప్పగించిన పదవికి న్యాయం చేయడం, వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం పనిచేయడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని అన్నారు. పదవీకాలంలో ప్రజల మధ్య ఉంటూ సేవలందించిన ప్రజాప్రతినిధులను సన్మానించడం ద్వారా వారి సేవలకు పార్టీ గౌరవం కల్పిస్తోందన్నారు. పదవి ముగిసిన తర్వాత కూడా ప్రజలతో మమేకమై వారి సమస్యలపై స్పందించాలని సూచించారు. ఇటీవల సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిందని, వారి సేవలు అభినందనీయమన్నారు.ప్రజలతో మమేకమైన ప్రజాప్రతినిధుల సేవలు అభినందనీయం: రమేష్‌కుమార్‌రెడ్డి స్థానిక సంస్థలు ప్రజలకు అత్యంత చేరువగా ఉండే వ్యవస్థలని హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చేసిన కృషి అభినందనీయమన్నారు. పదవులు మారవచ్చు.. కానీ ప్రజలతో ఏర్పడిన అనుబంధం మాత్రం కొనసాగాలని అన్నారు. పార్టీకి చెందిన ప్రతి ప్రజాప్రతినిధి, కార్యకర్త ప్రజల మధ్య చురుకుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల విశ్వాసమే ప్రజాప్రతినిధికి అసలైన గౌరవం: మోహన్‌రెడ్డి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి కోసం పనిచేసిన ప్రజాప్రతినిధులను గౌరవించడం మంచి సంప్రదాయమన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ పదవీకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారని కొనియాడారు.పదవి ముగిసినా ప్రజలతో అనుబంధం ముగియకూడదని, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచుకునేలా నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రాబోయే రోజుల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, ఎంపీపీ విజయలక్ష్మి జనార్దన్‌రెడ్డి,వైస్ ఎంపిపి లు రవి శంకర్ రెడ్డి,నాగమణి బాబు, నాగభూషణమ్మ (నల్లగుట్టపల్లె), ద్వారకనాథరెడ్డి (రాచపల్లె), తులసి (కసిరెడ్డిగారిపల్లె), మౌలా (గువ్వలచెరువు), చిన్నరెడ్డేమ్మ (చిట్లూరు), యశోద (హసనాపురం), రసూల్ బీ (కుమ్మరపల్లె), జిలాన్ బాష (కో ఆప్షన్) ఎంపీటీసీ సభ్యులు తమను సన్మానించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పదవులు ముగిసినా ప్రజలతోనే ఉంటూ తమ వంతు సేవ కొనసాగిస్తామని పేర్కొన్నారు.అప్పటి ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో తమ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించామని వారు తెలిపారు.

## పది రోజులుగా పైపులైన్ లీకేజీ - పట్టించుకోని యంత్రాంగం



**హోళగుంద,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండలం గజ్జేహళ్లి గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల తాగునీరు వృధాగా పోతుంది. గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీటి పైపులైన్ లీకేజీకి గురై దాదాపు పది రోజులు గడుస్తున్నా అధికారులు మరమ్మత్తులు చేపట్టకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. గ్రామంలో ఇప్పటికే భూ గర్భ జలాలు అడుగంటి తాగు నీటి ఎద్దడి నెలకొంది ఇలాంటి పరిస్థితుల్లో కొళాయి వచ్చిన ప్రతిసారీ లీకేజీ కారణంగా వందల లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు రోడ్డుపై పారి మురుగులో కలుస్తోంది. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి, మండల అధికారి (ఎంపీడీఓ) దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు."తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే, ఉన్న నీటిని ఇలా వదిలేయడం ఎంతవరకు సమంజసం? అధికారులు తక్షణమే స్పందించాలి" అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

## బేతంచెర్లలో 28 వార్డుల తుది జాబితా విడుదల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్



**బేతంచెర్ల:సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)**నగర పంచాయతీ సాధారణ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించిన తుది జాబితాను సోమవారం అధికారులు ప్రచురించారు. బేతంచెర్ల నగర పంచాయతీలోని 1 నుంచి 28 వార్డులకు సంబంధించిన జాబితాను ఫారం-6లో సిద్ధం చేసి ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో ఆర్‌టీ నం.1113, తేదీ 05.09.2026, అలాగే సంబంధిత శాఖ జారీ చేసిన రోక్ నం.13021-200-2026 ఎలెక్షన్-1-3, తేదీ 06.09.2026 ఉత్తర్వులు, మార్గదర్శకాల మేరకు రిజర్వేషన్ ప్రక్రియ కోసం ఓటర్ల సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా ఓటర్ల జాబితాను పరిశీలించి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా ఓటర్ల వివరాలను గుర్తించారు. అనంతరం వార్డుల వారీగా వివరాలను నమోదు చేసి తుది జాబితాను రూపొందించారు.సెప్టెంబర్ 21న తుది జాబితాను బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచారు. రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా ఈ జాబితా కీలకమైనదని అధికారులు తెలిపారు. సంబంధిత ఓటర్లు, ప్రజలు నగర పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి తమ వివరాలను పరిశీలించుకోవచ్చని సూచించారు.

**నిబంధనల ప్రకారమే ప్రక్రియ**

ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వులు, సంబంధిత శాఖ మార్గదర్శకాల మేరకు ఓటర్ల సర్వే నిర్వహించి తుది జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. 1 నుంచి 28 వార్డులకు సంబంధించిన ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా ఓటర్ల వివరాలను ఫారం-6లో పొందుపరిచి ప్రజల పరిశీలనకు ఉంచామని చెప్పారు. ప్రజలు జాబితాను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకోవాలని సూచించారు.

## డోన్ నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి**

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి**

**రాయలసీమ ప్రాంత కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి**

**తాసిల్దార్, ఎంపీడీవో లకు వినతిపత్రం సమర్పణ**



**బేతంచెర్ల: సెప్టెంబర్21 (ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.ఎన్న అధ్యక్షతన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, రైతు సంఘం నాయకులు రమేష్ రెడ్డి, మాల మహానాడు బొల్లి.మద్దిలేటి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాల పిల్లలకు అన్ని రకాల విద్యా ఫీజులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు కరువు పరిస్థితుల నేపథ్యంలో పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని, పశువులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు, హంద్రీ-నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నీటితో నింపి భూగర్భ జలాలను పెంచడంతో పాటు, సాగునీరు మరియు తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో 14 రకాల నిత్యావసర సరుకులను ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా సబ్సిడీ ధరలకు ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టేందుకు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్రం ప్రకటించిన గ్రామీణ ఉపాధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 2026--27 సంవత్సరానికి రోజువారీ వేతనం రూ.312గా ఉంది; అందువల్ల రూ.600 వేతనం అనేది ఈ ధర్నా ద్వారా చేస్తున్న అదనపు డిమాండ్‌గా ప్రభుత్వం పరిగణించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, వైఎస్ఆర్సిపి, కాంగ్రెస్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి, ఏపీ.రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, దళిత కుల పోరాట సమితి, చేతి వృత్తిదారుల సమాఖ్య, నాయకులు, కార్యకర్తలు, తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, బాలు, మధు, ఖదీర్, గోపి, రాముడు, సుబ్బరాయుడు, ప్రసాద్, ఈశ్వర్, చిన్నగోపి,అన్నాల.తిరుమలేష్, శ్రీనివాసులు, వెంకట రాముడు,పురుషోత్తం రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, మంగలి మద్దయ్య, రాఘవరెడ్డి, కొట్టాల రవి, కృష్ణయ్య హెన్రీ బాబు, ఆదాము, జయరామిరెడ్డి, నాగ తిమ్మయ్య, సతీష్, సంజీయుడు, సోమన్న, శ్రీరాములు, నాగేశ్వరరావు, నాగ తిమ్మయ్య, నగేష్, సుంకన్న, నాగార్జున, కృష్ణ, మధు, సుధాకర్, మునిస్వామి, బొల్లి.మద్దిలేటి మరియు విద్యార్థులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 11 వేల పోలీస్ పోస్టులు భర్తీ చేయాలి

: ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జీ. సంతోష్ కుమార్




**కర్నూల సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి, స్టాఫ్ రిపోర్టర్ )**నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఉద్యోగాల భర్తీలో యువత ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జీ. సంతోష్ కుమార్ విమర్శించారు. ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయకుండా పరిమిత సంఖ్యలో నోటిఫికేషన్లతో సరిపెట్టడం వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు, జీ.సంతోష్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్ర అసెంబ్లీలో పోలీస్ శాఖలో 20వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర డిజిపి కోరిన ప్రకారం 11639 పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై పోస్టుల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి అనుమతుల పంపుతున్నామని వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మాయమాటలతో మోసం చేసి ఇప్పుడు కేవలం 2050 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ముమ్మాటికి నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు, కావున కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రకటనలకు మాత్రమే పరిమితమై ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తే ఆధ్వర్యంలో నిరుద్యోగులను కలుపుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించి పోలీస్ శాఖ కాళీ పోస్టుల మొత్తానికి రీ నోటిఫికేషన్ వచ్చేంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖాళీలు భర్తీ చేయడానికి పాలకుల నిర్లక్ష్యం వల్ల 7 సంవత్సరాల తర్వాత నోటిఫికేషన్ రావడం జరిగిందని ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ లేకపోవడం వల్ల చాలామంది నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి ఎదురుచూసి శాశ్వతం నిరుద్యోగులుగా మారే ప్రమాదం కావున ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితిని 35 సంవత్సరాల కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 2 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల పైన సరైన సమాచారం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అలా కాకుండా ప్రకటనలకే పరిమితం అవుతాం నిరుద్యోగులను మోసం చేస్తామంటే ఏఐవైఎఫ్ గా నిరుద్యోగులను ఏకతాటిపైకి తెచ్చి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారి హెచ్చరించారు కార్యక్రమంలో నిరుద్యోగుల జేఏసీ నాయకులు నాగార్జున, వాలంటీర్ అసోసియేషన్ నాయకులు మహబూబ్ బాషా జిల్లా ఆఫీస్ బేరర్స్ రమేష్, హనుమేష్,బిసన్న,రాజీవ్, రాజు,జిల్లా సమితి సభ్యులు రాజు నాగరాజు అంజిత్,జాఫర్ పటేల్, చిన్న,సురేష్,శ్రీకాంత్, కళాఖర్,చంటి,అఖిల్,రవి, తదితరులు పాల్గొన్నారు

# సర్వే నంబర్ 1000లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

### ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకుని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి: బీఎస్పీ



**రాయచోటి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో, రాజధాని కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న శ్రీరామ్ నగర్‌లోని సర్వే నంబర్ 1000లో సుమారు 3 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన ప్రయత్నాలపై తక్షణమే విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీ యుగంధర్ అబ్బవరం రెవెన్యూ అధికారులను కోరారు.ఈ మేరకు రాయచోటి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డిఓ) గారికి ఫిర్యాదు అందజేసినట్లు ఆయన తెలిపారు.స్థానికుల నుంచి అందిన సమాచార ప్రకారం సర్వే నంబర్ 1000లోని సుమారు 3 సెంట్ల స్థలంపై కొందరు వ్యక్తులు హక్కులు ఉన్నట్లుగా వ్యవహరిస్తూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందని యుగంధర్ అబ్బవరం తెలిపారు. ఈ అంశానికి సంబంధించి సంబంధిత వ్యక్తుల మధ్య ఇటీవల ఘర్షణ కూడా జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ పరిస్థితి భవిష్యత్తులో శాంతిభద్రతల సమస్యలకు దారితీయకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ముందుగా భూమి వాస్తవ స్థితిని అధికారికంగా నిర్ధారించాలి అని ఆయన అన్నారు. సర్వే నంబర్ 1000కు సంబంధించిన అడంగల్, 1-బి ,ఆర్ ఓ ఆర్ మరియు ఇతర రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సంబంధిత స్థలంలో అధికారిక సర్వే నిర్వహించి భూమి హోదాను స్పష్టంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు.ఆ స్థలం ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నిర్ధారణ అయితే, “ఈ స్థలం ప్రభుత్వ భూమి -- ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి హక్కు లేదు -- ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును” అని పేర్కొంటూ స్పష్టమైన హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా, ఇప్పటికే అక్కడ ఎవరైనా కంచెలు, నిర్మాణాలు, హద్దు రాళ్లు లేదా ఇతర ఆక్రమణ చర్యలకు పాల్పడి ఉంటే, వాటిపై చట్టప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని యుగంధర్ అబ్బవరం కోరారు.ఇటీవల ఈ స్థలానికి సంబంధించి ఘర్షణ జరిగినట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో, రెవెన్యూ మరియు పోలీసు అధికారులు సమన్వయంతో వ్యవహరించి శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దాని రక్షణకు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని యుగంధర్ అబ్బవరం పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే, వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశంపై రెవెన్యూ అధికారులు తక్షణ స్థల పరిశీలన, సర్వే నిర్వహించి, భూమి హోదాను అధికారికంగా నిర్ధారించడంతో పాటు తీసుకున్న చర్యలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని బీఎస్పీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యుగంధర్ అబ్బవరం కోరారు.

# రాయచోటి పట్టణాభివృద్ధికి రూ.244.32 కోట్ల భారీ నిధులు

### తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధికి ప్రాధాన్యత
### మంత్రి మండిపల్లి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు
### ముఖ్యమంత్రికి, మున్సిపల్ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి




**రాయచోటి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలన్న రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి మేరకు పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ద్వారా వివిధ పథకాల కింద మొత్తం రూ.244.32 కోట్ల విలువైన పనులకు నిధులు కేటాయించబడినట్లు మంత్రి మండిపల్లి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా సురక్షితమైన తాగునీటి సరఫరా, నీటి వనరుల పునరుద్ధరణ, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, నాణ్యమైన రహదారులు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నారు. అమృత్ 2.0 పథకం కింద తాగునీటి సరఫరా, నీటి వనరుల పునరుద్ధరణకు రూ.3.68 కోట్లు కేటాయించగా, పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఎస్ బి యం 2.0 కింద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు రూ.4.96 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపుల ద్వారా రోడ్లు, డ్రైన్లు, పూడికతీత పనులకు రూ.3.68 కోట్లు కేటాయించారు. ఈ మూడు విభాగాల్లో ప్రస్తుతం జరుగుతున్న పనుల మొత్తం విలువ రూ.12.32 కోట్లు.భవిష్యత్ పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కీలక పనులకు కూడా నిధులు కేటాయించారు. హెచ్ ఏ యం విధానం ద్వారా రోడ్లు, డివైడర్లు, పార్కులు, వీధి దీపాల కోసం రూ.35 కోట్లు కేటాయించగా, ఈ పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి.అత్యంత ప్రాధాన్యత కలిగిన యుఐడిఎఫ్-×ఌ పథకం కింద రాయచోటి పట్టణంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి రూ.197 కోట్లు కేటాయించారు. ఈ పనులు ప్రస్తుతం పాలనా అనుమతుల దశలో ఉన్నాయి.దీంతో రాయచోటి పట్టణానికి వివిధ పథకాల కింద కేటాయించిన నిధుల మొత్తం రూ.244.32 కోట్లకు చేరింది. రాయచోటి పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయింపు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ లకు మంత్రి మండిపల్లి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తూ, చేపట్టిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయడానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.రాయచోటి పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందిన, మెరుగైన మౌలిక వసతులతో కూడిన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం

### – విశ్వబ్రాహ్మణ సోదరులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించిన వైసిపి యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**విశ్వకర్మ జయంతి ఉత్స వాల్లో భాగంగా సోమవారం ఆమదాలవలసలో విశ్వబ్రాహ్మణ సోదరులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు,వైసిపి యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అనంతరం తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని, అందరూ ఐకమత్యంతో పండుగలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.



# నేరేడుచర్లలో గ్యాస్ సిలిండర్ నుంచి భారీ మంటలు



**ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 21ప్యాపిలి:** మండలంలోని నేరేడుచర్లలో గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గంగిశెట్టి శేషావతి వంట చేస్తుండగా జరిగిన ఈ ఘటనలో టీవీ, ఫ్రిజ్, ఇతర సామగ్రి కాలిపోయాయి. సమాచారం అందుకున్న ప్రియా సిమెంట్ ఫ్యాక్టరీ ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

# అందరికీ చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 92 ఫిర్యాదులు.**



**కర్నూలు సెప్టెంబర్ 21,( ప్రజా జ్యోతి,స్టాఫ్ రిపోర్టర్)** కర్నూలు లో ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) నా కుమారుడికి బెంగళూరులో,సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.14 లక్షలు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గోనెగండ్లకు చెందిన బోయ హనుమంతు ఫిర్యాదు చేశారు.2) బ్యాంకు మేనేజర్ క్రాప్ లోన్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని, ఇప్పటివరకు రుణం మంజూరు చేయకుండా తిప్పుకుంటున్నారని ఆదోనికి చెందిన అంజిబాబు ఫిర్యాదు చేశారు.3) పొలం విషయంలో తనపై కొందరు వ్యక్తులు దాడి చేశారని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, కోయిలకొండ గ్రామానికి చెందిన రాజు ఫిర్యాదు చేశారు.4) కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కృష్ణగిరి లో పరిచయమైన ఓ వ్యక్తి నా నుంచి రూ. 8 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు శ్రీరామనగర్‌కు చెందిన నారాయణ గౌడ్ ఫిర్యాదు చేశారు.5) నాకు,మా అన్నకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 26 లక్షలు తీసుకొని ఒక టీచర్ మోసం చేశాడని తిరిగి ఇప్పించాలని కల్లూరు మండలం, బస్తిపాడు గ్రామానికి చెందిన కుర్వ సురేంద్రబాబు ఫిర్యాదు చేశారు.6) ఒక వ్యక్తి నా స్నేహితులకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఆరుగురి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.12 లక్షలు తీసుకుని మోసం చేశారని సగం డబ్బులు మాత్రమే తిరిగి ఇచ్చారని కర్నూలు ఇందిరాగాంధీనగర్‌కు చెందిన మహేష్ బాబు ఫిర్యాదు చేశారు.7) హర్యానా నుంచి ముర్రా జాతి గేదెలను పంపిస్తామని యూట్యూబ్‌లో డైరీ ఫామ్ పేరుతో హరీష్ అనే వ్యక్తి నమ్మించి, రూ.లక్ష కు పైగా డబ్బులు తీసుకుని మోసం చేశారని తన నుంచి తీసుకున్న డబ్బులను రికవరీ చేసి ఇప్పించాలని కర్నూలు,డాక్టర్స్ కాలనీకి చెందిన మధురిమ ఫిర్యాదు,చేశారు.ఈ ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా,సిఐలు ఇస్మాయిల్,మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# జలదృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఘన నివాళులు

**హైదరాబాద్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ జలదృశ్యంలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్/లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, తుడా చైర్మన్ గుండు సుధారాణి, వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బీసీలు, చేనేత కార్మికులు, పద్మశాలీల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీభవన్లో కూడా తెలంగాణ ఖఅఅ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి కాంగ్రెస్ శ్రేణులు బాపు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులు అర్పించారుకొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళు లర్పించారు.

# గణనాథునికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దంపతులు ప్రత్యేక పూజలు

### భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

**రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది,

# ప్రజలే నా కుటుంబం వారి కోసం చివరి శ్వాస వరకు పోరాడతా!

కార్యకర్తకు అండగా వైఎస్సార్‌సీపీ.. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

వైఎస్ఆర్ సిపి గుర్తింపు కార్డువిలువకు, బాధ్యతకు ప్రతీక

మా కార్యకర్తపై దెబ్బ పడితే చూస్తూ ఊరుకోం..

స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో వైఎస్ఆర్ సిపి జెండా ఎవరాలి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రామాపురం మండలంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డుల పంపిణీలో శ్రీకాంత్ రెడ్డి

పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ గడికోట మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి





**రామాపురం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** ప్రజలే తన కుటుంబమని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం తమ పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తపై ఒక్క దెబ్బ పడితే చూస్తూ ఊరుకునేది లేదని, కార్యకర్తల రక్షణకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రామాపురం మండల వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న పార్టీ ప్రతినిధులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పదవులు, గుర్తింపు కార్డులు కేవలం హోదాకు గుర్తులు కాదని, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతకు ప్రతీకలని అన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తాను, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కరువుతో రైతన్న విలవిల.. ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు!

అన్నమయ్య జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని రైతులు, ప్రజలు అల్లాడుతున్నారని శ్రీకాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడంతో పాటు మామిడి తోటలు నిట్టనిలువు నా ఎండిపోతున్నాయని తెలిపారు. తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు. తక్షణమే కరువు మండలా లను గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు పంట నష్టపరి హారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి చర్యలు చేపట్టాలని కోరారు.

**30 నెలల పాలనలో కొత్త పెన్షన్ ఎక్కడ? కొత్త ఇల్లు ఎక్కడ?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 30 నెలలు పూర్తవుతున్నా కొత్తగా ఒక్క పెన్షన్ మంజూరు చేశారా? కొత్తగా ఒక్క ఇల్లు ఇచ్చారా? అని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అర్హులైన వారికి పెన్షన్లు అందించామని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఆరు నెలలకు కొత్త పెన్షన్లు మంజూరు చేసే విధానం కొనసాగిందని గుర్తుచేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ప్రజలు ఈ పరిణామాలను గమనించాలని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించేదని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోపే పరిహారం అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా ద్వారా రైతులకు అండగా నిలిచామని అన్నారు. ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే రైతులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**హామీల అమలేది..?**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని శ్రీకాంత్‌రెడ్డి విమర్శిం చారు. మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం ఎక్కడ? 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ హామీ ఏమైంది? నిరుద్యోగు లకు రూ.3 వేల భృతి ఏమైంది? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**రాయచోటికి అన్యాయం..**

రాయచోటిని జిల్లా కేంద్రంగా తొలగించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా రాయచోటి ప్రాంతానికి సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.

**కార్యకర్త కుటుంబానికి జగన్ అండ**

వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులతో జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరామర్శిస్తారని చెప్పారు. పార్టీ తరఫున రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

**స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం పోరాడాలని శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

**గుర్తింపు కార్డు.. కార్యకర్త సేవలకు గుర్తింపు!**

**పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి:వైఎస్సార్‌సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్‌రెడ్డి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి గుర్తింపు కార్డులు అందించడం ద్వారా వారి సేవలకు పార్టీ గుర్తింపు కల్పించినట్లవుతుందని అన్నారు.గుర్తింపు కార్డు కేవలం ఒక కార్డు కాదని, పార్టీ అప్పగించిన బాధ్యతకు, కార్యకర్త చేస్తున్న సేవకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ధైర్యంగా, ఐకమత్యంతో, క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.అందరూ సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని, రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభా వంతో పనిచేయాలని రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి వెన్నెముక.. గుర్తింపు కార్డు వారి సేవలకు గౌరవం: మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి**

వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెన్నెముకని, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్త సేవలను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత పార్టీపై ఉందని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయి నుంచి వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి గుర్తింపు కార్డులు అందించడం వారి సేవలకు లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు.గుర్తింపు కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం కాదని, పార్టీ తమపై ఉంచిన నమ్మకానికి, అప్పగించిన బాధ్యతకు ప్రతీకగా భావించాలని అన్నారు. కార్డు పొందిన ప్రతి కార్యకర్త మరింత బాధ్యతతో ప్రజల్లోకి వెళ్లి, ప్రజల సమస్యలను తెలుసుకుని వారి పక్షాన నిలవాలని సూచించారు. పార్టీ బలోపేతం నాయకుల వల్ల మాత్రమే సాధ్యం కాదని, గ్రామస్థాయిలో నిరంతరం ప్రజల మధ్య ఉండే కార్యకర్తల కృషితోనే పార్టీ పునాదులు మరింత పటిష్టమవుతాయని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి, యువతను, మహిళలను పార్టీతో అనుసంధానం చేయాలని సూచించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని, విభేదాలకు తావులేకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయంగా మమేకమైన శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలై,నాయకులతో శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు ఆత్మీయంగా మమేకమయ్యారు.

# కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.






**కర్నూలు సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి, స్టాఫ్ రిపోర్టర్ )** నగరంలో 1700 మంది పోలీసులతో పటిష్ట భద్రత.పోలీసులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలి. నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు. కర్నూలు నగరంలో మంగళవారం గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు అన్నారు.ఈ సంధర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు సమావేశమై దిశా నిర్దేశం చేశారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా,ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ భాద్యతతో పని చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. శోభా యాత్ర జరిగే రహదారులు, కూడళ్ళు, నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు లేకుండా నిఘా ఉంచాలన్నారు.విధుల పట్ల అలసత్వం ప్రదర్శించ కూడదన్నారు. నిమజ్జన ఘాట్ల దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు.పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా భాద్యతగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు,ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యహరించాలన్నరు కర్నూలు నగరంలో 1,000కు పైగా గణేష్ విగ్రహాలు ఉన్నాయని,సాధారణంగా కర్నూలు నగరంలోని వినాయక్ ఘాట్‌లో నిమజ్జనం నిర్వహిస్తారన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తక్కువగా ఉండటంతో వినాయక్ ఘాట్‌తో పాటు నన్నూరు,ఉలిందకొండ ప్రాంతాల్లో అదనపు నిమజ్జన ఘాట్లను ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు వన్‌టౌన్ పరిధిలోని రాంభొట్ల దేవాలయం పరిసరాల నుంచి నిమజ్జన కార్యక్రమం. ప్రారంభమవుతుందన్నారు.నిమజ్జన మార్గాలు, ఘాట్ల వద్ద కలిపి సుమారు 1,700 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.నంద్యాల, కడప, అనంతపురం జిల్లాల నుంచి వచ్చిన అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశామన్నారు.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు బందోబస్తు కొనసాగుతుందన్నారు. నిమజ్జనానికి వచ్చే ప్రజలు పోలీసుల భద్రతా సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.నన్నూరు, ఉలిందకొండ ప్రాంతాల్లో నీటి ప్రవాహం,నీటి లోతు ఎక్కువగా ఉన్నందున మరింత జాగ్రత్తగా ఉండాలని,నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం నిర్వహించాలన్నారు. పిల్లలు,వృద్ధులు నీటి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటుందన్నారు. భారీ వాహనాలకు నగరంలో అనుమతి ఉండదని, అవసరాన్ని బట్టి ప్రధాన రహదారులపై వన్‌వే విధానం అమలు చేస్తామన్నారు. కొన్ని మార్గాల్లో ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సీ క్యాంప్ నుంచి ఎక్కువ సంఖ్యలో గణేష్ విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున, అక్కడి నుంచి హైవే దాటి గణేష్ ఘాట్‌కు వచ్చే మార్గాల్లో ప్రత్యేక ట్రాఫిక్, భద్రతా చర్యలు చేపట్టామన్నారు .నిమజ్జన కార్యక్రమంలో నిబంధనలకు లోబడి డీజేలు నిర్వహించాలని, నిర్దేశించిన శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలన్నారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వాహనదారులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎఎస్పీ శ్రీమతి సుస్మిత ఐపియస్ గారు,అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్,డిఎస్పీలు, సిఐలు,ఆర్ ఐలు,ఎస్సైలు,ఆర్ ఎస్సైలు,సివిల్,ఎఆర్,ఎపిఎస్పీ, స్పెషల్ పార్టీహోం గార్డ్సు, కర్నూలు జిల్లా తో పాటు నంద్యాల,కడప, అనంతపురం జిల్లాల పోలీసులు ఉన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ మరియు కొమ్మువారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ :** శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో సైతం రిజర్వేషన్లు కల్పించాలి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. కాచిగూడలో జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూద నాచారి మాట్లాడుతూ. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యామిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.'బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమిలేయర్‌ను తక్షణమే తొలగించాలి.కేంద్రస్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుచేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ ఓబీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు దానకర్ణచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు, రవికుమార్ ముదిరాజ్, రామరాజ్, అల్లం యాదయ్య, చెన్నయ్య, జీ మల్లేశ్, సీ రామమూర్తి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్, నగేశ్‌రాజ్, గౌతం, నీలం వెంకటేశ్, సీ రాజేందర్, నిఖిల్ పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో దారుణం శవాన్ని పీక్కుతిన్న ఎలుకలు

**వరంగల్ :** వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అమానుషం.. ఫ్రీజర్ లేకపోవడంతోనే ఘోరం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ తీరుకు అద్దం పడుతూ వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది.మార్చురీలో భద్రపరిచిన మృతదేహాన్ని ఎలుకలు కొరికి తినడం తీవ్ర కలకలం రేపింది.వరంగల్ జిల్లాకు చెందిన గారె వీరయ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శవపంచనామా మరియు పోస్టుమార్టం నిమిత్తం శనివారం రాత్రి ఆయన మృతదేహాన్ని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆదివారం ఉదయం పోస్టుమార్టం కోసం కుటుంబ సభ్యులు వెళ్లగా, మృతదేహంపై కంటి భాగాలను ఎలుకలు పీక్కుతిన్న ఆనవాళు కనిపించాయి.మార్చురీ గదిలో మృతదేహాలను భద్రపరిచేందుకు కనీస వసతులు, ఫ్రీజర్ సౌకర్యం లేకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య లోపం, సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడ్డారు.తక్షణమే ఆసుపత్రిలో ఆధునిక వసతులు, ఫ్రీజర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ప్రాంగణంలో ఆందోళనకు దిగారు.

## హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల ”26”న ముదిరాజ్ సింహ గర్జన మహాసభ



**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్- చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ - డి నుండి బీసీ - ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్య కారులకు వయస్సు 50”స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల ళ 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు ఈసమావేశంలో ముదిరాజ్ ఇల్లంతకుంట ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు కూనబోయిన బాలరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులు రఘు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం -1 అధ్యక్షులు కూనబోయిన దేవయ్య ముదిరాజ్, సొసైటీ ట్రెజరర్ రెగుల కార్తీక్ ముదిరాజ్, ఎంద్ర భుచ్చయ్య, ముదిరాజ్ సభ్యులు కూనబోయిన కనుకయ్య ముదిరాజ్, కునబోయిన రాజు, కూనబోయిన సుధాకర్, కునబోయిన కనుకయ్య, కూనబోయిన బాలరాజు, రేగుల అనీల్, కునబోయిన బాలరాజు, కునబోయిన కార్తీక్, కునబోయిన పరశురాం, కునబోయిన రాజు, ఎంద్ర రవి, ఎంద్ర నరేష్, కునబోయిన రాజు, కూనబోయిన శేఖర్, కునబోయిన కనుకరాజు , గంగు రాజు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు

## సంజీవ్ గాంధీ నగర్‌లో పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ

**26 ఏళ్లుగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**కుత్బుల్లాపూర్ :** స్థానికనియోజకవర్గంలోని సంజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,